# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
గురువారం
09-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 281
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, గురువారం, తిథి. ఏకాదశి ఉ.10.42 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, సా:09.57 వరకు, వర్జ్యం: ఉ.07.07-08.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.07-10.52 వరకు, రాహుకాలం: మ.01.24-02.49 వరకు

## బీజేపీ మాదిగ విశ్వరూప సభ..

### 11న రాష్ట్రానికి మరోసారి ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. బీజేపీ కూడా తమ అగ్రనేతలను ఆహ్వానిస్తూ ప్రచార హోరును పెంచింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ బీసీ ఆత్మగౌరవ సభకు హాజరైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఈ నెల 11న రాష్ట్రానికి మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాన మంత్రి పాల్గొననున్నారు. సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయానికి మోడీ రానున్నారు. 5 గంటల నుండి 5.40 వరకు పరేడ్ గ్రౌండ్ ..మిగతా 2లో

# నోట్ల కట్టలతో.. ఓట్లు కొనలేరు

ప్రజాస్వామ్యంలో ప్రజల వజ్రాయుధం వారి ఓటే.. మీ ఓటే తలరాతలను నిలబెడుతుంది: సీఎం



### చెన్నూరులో చెల్లని నోటు బెల్లంపల్లిలో చెల్లుతుందా..?

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 50 ఏళ్ల వెనుకకే...

ధరణి తీసేస్తే దళారులు మొదలవుతారు

బెల్లంపల్లి దళిత బిడ్డ చిన్నయ్యను గెలిపిస్తే మరింత అభివృద్ధి

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

మంచిర్యాల, నవంబర్ 8 (మనం ప్రతినిధి): చెన్నూరులో చెల్లని నోటు బెల్లంపల్లిలో ఎలా చెల్లుతుంది.. చెన్నూరు ప్రజలు ఓటమిపాలు చేసిన వినోద్ బెల్లంపల్లిలో ఎలా గెలుస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వ్యాఖ్యానించారు. నోట్ల కట్టలతో ..మిగతా 2లో





## ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దు

### కాసులకు అమ్ముడుపోయే పార్టీ కాంగ్రెస్

సర్కార్ వ్యతిరేక ఓట్లను చీల్చి గెలవాలని బీఆర్ఎస్ కుట్ర

బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, డ్రగ్స్, కమీషన్ల దందాతో అల్లాడుతున్న కరీంనగర్

వ్యాపారస్తులు సైతం వ్యాపారాలు చేసుకోలేని దుస్థితి

మీ పక్షాన నిరంతరం పోరాడుతున్న బీజేపీకి మద్దతివ్వండి

పేదల ప్రభుత్వాన్ని తీసుకువద్దాం...

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్

కరీంనగర్, నవంబర్ 8 (మనం బ్యూరో): తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పెద్ద ఎత్తున డబ్బులు పంచారని ఆరోపించారు. కరీంనగర్‌లోనూ సర్కార్ వ్యతిరేక ఓట్లను చీల్చే కుట్ర జరుగుతోందన్నారు. కరీంనగర్ ..మిగతా 2లో



## ఇంకా ఎంత దిగజారుతారు..?

### నితీష్ వ్యాఖ్యలపై ప్రధాని ఫైర్

భోపాల్, నవంబర్ 8 : జనాభా నియంత్రణలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం విరుచుకుపడ్డారు. ఈ విషయంలో ప్రతిపక్షాల మౌనాన్ని ఆయన ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లోని గునా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన.. నితీష్ వ్యాఖ్యలు దేశానికి అవమానకరమని అన్నారు. 'భారత కూటమికి చెందిన ప్రధాన నాయకుడు బిహార్ అసెంబ్లీలో మహిళలపై అసభ్య ..మిగతా 2లో



## మహిళలపై సీఎం వ్యాఖ్యలపై దుమారం

### వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన

### అసెంబ్లీలోనే క్షమాపణలు చెప్పిన నితీశ్

బిహార్, నవంబర్ 8: బీహార్ అసెంబ్లీలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని సష్టించాయి. ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ముఖ్యంగా మహిళా ప్రజా ..మిగతా 2లో

## ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ప్రాజెక్టులకు మేము అడ్డుపడ్డమా

అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధం

ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్




హుస్నాబాద్, నవంబర్ 8 (మనం న్యూస్): యావత్ తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, హుస్నాబాద్‌లో దానికంటే రెండింతల మార్పు ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ఎందుకంటే పది సంవత్సరాలు చేసిన ఇక్కడి శాసనసభ్యుడు అసమర్థుడని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సతీమణి మంజులతో ..మిగతా 2లో

## నీ ముక్కు నేలకు రాస్తావా..

కేసీఆర్‌కు రేవంత్ సవాల్

24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే

బరాబర్ ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం


ధరణి ముసుగులో కేసీఆర్ కుటుంబం హైదరాబాద్ పరిసర భూములను కబ్జా

కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు మింగిన కేసీఆర్

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



ఆదిలాబాద్, నవంబర్ 8 (మనం న్యూస్): 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఐటిడీఏలను నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్ అని మండిపడ్డారు. గిరిజనేతలను నిండా ముంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలను దత్తత తీసుకుని అన్ని ప్రాంతాలతో ముందుకు తీసుకెల్లుతామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఇంద్రవెల్లి కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం బిచ్చ మెత్తుకునేదన్నారు. సదర్ మాట్, కడెం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ కాదా? కరెంట్ ఎక్కడ పోతది. గంటల కరెంట్ ఇస్తున్నావా సబ్ స్టేషన్‌కు పోదాం. 24 గంటల కరెంట్ ఇస్తే మేము నామినేషన్ వేయము.. సీఎం కేసిఆర్‌కు సవాల్ విసిరారు. సవాల్‌కు ఒప్పుకుంటావా లేదంటే ఇంద్రవెల్లిలో ముక్కు నేలకు రాస్తావా అని సవాల్ విసిరారు. 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చే బాధ్యత ..మిగతా 2లో



## షెడ్యూల్ ఖరారు

### డిసెంబర్ రెండో వారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..?

న్యూఢిల్లీ, నవంబర్ 8 : పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. డిసెంబర్ రెండో వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని, క్రిస్మస్‌కి ఒక రోజు ముందు ఈ సమావేశాలు ముగియవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 3న ఐదు ..మిగతా 2లో

### మంచిమాట

గొడవకి అవకాశం ఉన్న సమయంలో మౌనంగా ఉండండి. గొడవ తప్పదు అనుకుంటే బయటకు వెళ్ళండి, కానీ బంధాన్ని నిలుపుకోండి.

శుభోదయం

## ఆరు గ్యారెంటీలే కాదు..

### నేను మరో హామీ ఇస్తున్న..!

కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 8 (మనం న్యూస్): 6 గ్యారెంటీలకంటే నేను ఇంకో పథకం ఇస్తున్న అదే ప్రశాంతమైన ఖమ్మం అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఒకప్పుడు ఈ కాలనీ నుంచి అర్ధరాత్రి కూడా నీళ్లకోసం ఫోన్‌లు వచ్చేవన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నేను మంచి సన్నిహితులం మని తెలిపారు. ఆ రోజున ఖమ్మం మొత్తానికి చిన్న పార్క్ కూడా ఉండేది కాదని తెలిపారు. పెరిగే ఖమ్మంను చూసి కబ్జాలకు గురవుతున్న.. 500 ఎకరాల్లో వెలుగుమట్ల పార్కును ఏర్పాటు చేశానని తెలిపారు. మంత్రి ఓ మాఫియాను తయారు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత వాతావరణంను విచ్చిన్నం చేశారని అన్నారు. డిసెంబర్ 3న తర్వాత ఇవేమీ ఉండవన్నారు. తండ్రి ఉగ్రవాదుల ..మిగతా 2లో

### తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసుల సోదాలు.. 2

### కేసీఆర్‌ను గద్దె దింపడమే నా లక్ష్యం

అది బీజేపీతో సాధ్యం కాలేదు..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



వివరాలు.. 2లో

## సీఎం కేసీఆర్ ఏకె 47 లాంటోడు

గతుకుల గజ్వేల్ నుండి బతుకుల గజ్వేల్‌గా మార్చిన కేసీఆర్

నేడు కేసీఆర్ నామినేషన్ నేపథ్యంలో హరీశ్‌రావు పరిశీలన

వివరాలు.. 7లో




## మీరు చూసింది ట్రైలర్ మాత్రమే..

### ఇంకా చాలా ఉంది..

పారిశ్రామికవేత్తల సమస్యలన్నీ తీరుస్తాం

విద్యుత్ తగినంత ఉండటం వల్లే పారిశ్రామిక వృద్ధి

పారిశ్రామికవేత్తలతో సమావేశంలో మంత్రి కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 8 (మనం న్యూస్): ది పార్క్ హోటల్ తెలంగాణ ఇండస్ట్రియలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో సోమాజిగూడలో ఇంటరాక్టివ్ మీటింగ్‌కు మంత్రి కేటీఆర్ హాజరై ఎన్నికల్లో పారిశ్రామికవేత్తల మద్దతు కోరారు. తాను ఇక్కడికి పూర్తి రాజకీయ నాయకుడుగానే వచ్చానని, మీ మద్దతు కావాలని పారిశ్రామిక వేత్తలను ఆయన కోరారు. పారిశ్రామికవేత్తలాగా కాకుండా ..మిగతా 2లో



## ఇంకా ఎంత దిగజారుతారు..?

(మొదటిపేజీ తరువాయి)

పదజాలం ప్రయోగించాడు. భారత కూటమిలోని ఏ నాయకుడు దీనికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది వారికి ఏమాత్రం అవమానకరంగా కనిపించట్లేదు. మహిళల గురించి ఇలా ఆలోచించే వ్యక్తులు మీకు ఏం మంచి చేయగలరు? మన అమ్మా, అక్కాచెల్లెళ్ల పట్ల ఇలాంటి దుర్మార్గపు వైఖరి ఉన్నవాళ్లు మన దేశాన్ని అవమానిస్తున్నారు' అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇంకా ఎంత దిగజారిపోతారని ఇండియా కూటమిని ఉద్దేశించి ప్రశ్నించారు. స్త్రీలు చదువుకుంటే.. భర్తలను కంట్రోల్లో పెట్టి జనాభాను తగ్గిస్తారని జనాభా నియంత్రణపై మాట్లాడిన నితీష్ కుమార్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. మహిళలు విద్యావంతులైతే కలయిక వేళ భర్తలను అదుపులో పెడతారని, తద్వారా జనాభా తగ్గుతుందని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. మహిళలు విద్యావంతులు అవుతున్నందువల్లే ఒకప్పుడు 4.3గా ఉన్న జననాల రేటు ప్రస్తుతం 2.9కు తగ్గిందని, త్వరలోనే 2కు చేరుతుందని నితీశ్ అసెంబ్లీలో అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ సహా ప్రముఖులు చిరునవ్వులు కురిపించారు. సీఎం వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని అసెంబ్లీలో బీజేపీ మహిళా ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. నితీష్ వ్యాఖ్యలు అవమానకరమని తక్షణమే క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. దీంతో ఎట్టకేలకు నితీష్ కుమార్ క్షమాపణలు చెప్పారు.

## బీజేపీ మాదిగ విశ్వరూప సభ..

(మొదటిపేజీ తరువాయి)

బహిరంగ సభలో నరేంద్రమోడీ పాల్గొననున్నారు. అనంతరం6 గంటలకు బేగంపేట నుంచి తిరిగి వెళ్లనున్నారు. మాదిగ ఉప కులాల (మాదిగ విశ్వరూప బహిరంగ సభ) బహిరంగ సభలో ఎస్సీ కులాల వర్గీకరణపై మోడీ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు బీజేపీలోని పలు వర్గాలు తెలిపాయి. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో బీజేపీ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాని రాక నేపథ్యంలో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మహిళలపై సీఎం వ్యాఖ్యలపై దుమారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు అగ్గి మీద గుగ్గిలమయ్యారు. అసెంబ్లీలోకి అడుగు పెట్టకుండా అడ్డుకున్నారు. చివరకు ఆయన మరో ద్వారం నుంచి లోపలకు వెళ్లాల్సి వచ్చింది. తన వ్యాఖ్యలు సష్టించిన కలకలం ఆయనకు అర్థమైంది. నిరసన సెగ నితీశ్‌కు చురక అంటించింది. అంతే.. తప్పును గ్రహించిన నితీశ్, క్షమాపణ కోరుతూ తనను తానే నిందించుకున్నారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటించారు. తాను కేవలం మహిళా విద్య గురించి మాత్రమే మాట్లాడానని, తన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. ఇంత రచ్చకు కారణమైన ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా దెబ్బకొడతాయా లేక క్షమాపణ కోరడం వల్ల నష్టాన్ని నివారిస్తుందా అన్నదే ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ జనాభా నియంత్రణ గురించి మాట్లాడుతున్నారు. 'ఒక మహిళ కోరుకుంటే, ఆమె జనాభాను నియంత్రించగలదు' అని చెప్పాలనుకున్నారు. కానీ ఆయన అంతటితో ఆగలేదు. 'మహిళ కోరుకుంటే తన భర్తను సెక్స్ చేయకుండా ఆపగలదు' అంటూ వివాదాన్ని రాజేశారు. నితీష్ కుమార్ చేసిన ఈ ప్రకటన తీవ్ర కలకలాన్ని సష్టించింది. నితీశ్ కుమార్ సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడారని, అందరికీ అర్థమయ్యే భాషలో వివరించారని కొందరు సమర్థించుకొచ్చే ప్రయత్నం చేశారు. కానీ నితీష్ కుమార్ చేసిన ఆ ప్రకటన మహిళా ఎమ్మెల్యేలను తీవ్రంగా బాధించింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను అందరూ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ మెయిన్ ఎంట్రన్స్ గేట్ వద్ద సీఎంను ఘెరావ్ చేశారు. సీఎం లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. చేసేది లేక మరో ద్వారం నుంచి నితీశ్ అసెంబ్లీ లోపలకు వెళ్లారు. సభ లోపల కూడా నిరసన జ్వాలలు ఆగలేదు. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి మరీ గోల చేశారు. సీఎం వ్యాఖ్యలను తప్పుబడుతూ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో నితీశ్ కుమార్ తన వ్యాఖ్యలపై అసెంబ్లీ లోనే వివరణ ఇస్తూ క్షమాపణలు చెప్పారు. తన వ్యాఖ్యలకు తానే సిగ్గుపడుతున్నానన్నారు. 'నన్ను నేను విమర్శించుకుంటున్నాను. నా వ్యాఖ్యల పట్ల సిగ్గుపడటమే కాకుండా విచారం కూడా వ్యక్తం చేస్తున్నాను. నేను మహిళలకు అండగా ఉంటాను. తాను కేవలం మహిళా విద్య గురించే మాట్లాడాను. మహిళలు చదువుకుంటే జనాభా పెరగదు అన్నదే తన మాటల అర్థం' అంటూ వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలతో ఏకీభవిస్తూ కొందరు సమర్థించినప్పటికీ.. తాను తన మాటలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించారు.

బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను సమర్థిస్తూ ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడిన అంశాన్ని సరైన కోణంలో చూడాలని కోరారు. ఆయన మాటల్లో అభ్యంతరకరం ఏమీ లేదని, సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా పాఠశాలల్లో పిల్లలకు ఈ విషయాలు చెబుతారని తెలిపారు. ఆయన మాటలను ఎవరైనా తప్పుగా అర్థం చేసుకుంటే అది సరికాదని అన్నారు. సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడ్డానికి ప్రజలు సిగ్గుపడుతుంటారని, నితీశ్ కేవలం జనాభా నియంత్రణ గురించి మాట్లాడుతూ ఈ విషయం చెప్పారని అన్నారు.

## షెడ్యూల్ ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల ఓట్ల లెక్కింపు తర్వాత కొన్ని రోజులకు పార్లమెంట్ సెషన్స్ ప్రారంభం కావచ్చని తెలుస్తోంది. ఐపీసీ, సీఆర్‌పీసీ మరియు ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో మూడు కీలక బిల్లులను శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ బిల్లులపై హోమ్ శాఖ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంట్లో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రతిపక్షాలు, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ల నిరసన మధ్య ఈ బిల్లు పార్లమెంట్ ముందుకు రాలేదు. సీఈసీ, ఈసీ హోదాలను క్యాబినెట్ కార్యదర్శికి సమానంగా తీసుకురావడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ప్రస్తుతం వారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాను అనుభవిస్తున్నారు. సాధారణంగా శీతాకాల సమావేశాలు నవంబర్ మూడో వారంలో ప్రారంభమై డిసెంబర్ 25 లోపు ముగుస్తాయి.

# నోట్ల కట్టలతో ఓట్లు కొనలేరు

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లను కొనలేరని, బెల్లంపల్లి ప్రజలు బిఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. బుధవారం బెల్లంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొ న్న కెసిఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల వజ్రాయుధం తమ ఓటేనని మీ ఓటే తలరాతలను నిలబెడుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక అభివృద్ధి సంక్షేమాలను ప్రవేశపెట్టామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బాస్‌లని, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో చెన్నూరులో పోటీ చేసి చిత్తుగా ఓడిపోయిన గడ్డం వినోద్ బెల్లంపల్లి ప్రజలు ఎలా గెలిపిస్తారన్నా. గత పాలకుల హయాంలో తెలంగాణ నయా వంచనకు గురైందని, వారి చేతుల్లో నలిగిపోయిన తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీల చేతుల్లో పెడితే 50 సంవత్సరాలు మళ్లీ వెనుకకు వెళుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. నల్ల బంగారం అయినా బొగ్గును వెలికితీయ చేతకాక 49 శాతాన్ని కేంద్రానికి కట్టబెట్టిన నీచ చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. సింగరేణి కార్మికులకు 1000 కోట్ల లాభాలను పంచుతున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని కెసిఆర్ పేర్కొన్నారు. అదానికి అమ్ముడు పోయే మోడీ బిజెపి అని ఆ పార్టీకి ఓటేస్తే దేశాన్ని మోడీ అమ్ముకుంటాడని, మత చిచ్చులు పెట్టే బిజెపిని తెలంగాణలో అడుగుపెట్టనీయద్దని పిలుపునిచ్చారు. రైతులను అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని రైతుబంధు పేరు పెట్టి రైతులను ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. రైతు బంధు పథకాన్ని బంద పెడదామన్న కాంగ్రెస్ ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ధరణి పోర్టల్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ రాష్ట్రంలో దళారులు మొదలవుతారని దళారుల రాజ్యం రాకుండా ఉండాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండాలని, కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని కెసిఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో సూట్ కేసులు తెచ్చినోళ్ళు కావాలో లేక తెలంగాణ ఉద్యమకారుడు కావాలో బెల్లంపల్లి ప్రజలు గ్రహించుకోవాలని, దళిత బిడ్డ దుర్గం చిన్నయ్య గెలిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి చలో బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఆశీర్వాద సభలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, నడిపెల్లి దివాకర్ రావు, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్సీ వెంకట్రావు. కెంగర్ల మల్లయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు

(మొదటిపేజీ తరువాయి)




ప్రత్యేక పూజలు చేసి ఆయన తల్లి ఆశీర్వాదం తీసుకొని పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తొలి సెట్‌ను మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకట రెడ్డి, అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్ షాలోమ్‌కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ నామినేషన్ పత్రాలు అందజేసారు. ఆనంతరం పట్టణ కేంద్రంలోని అనభేరి విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించి రెండవ సెట్‌ను సైతం దాఖలు చేసారు. అంబేద్కర్ చౌరస్తాలో పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు హుస్నాబాద్ శాసనసభ్యుడిగా నియోజకవర్గానికి ఏమి చేసారో చెప్పాలని అంబేద్కర్ సాక్షిగా సవాలు చేస్తున్నాని అన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ఇంత వరకు పూర్తి చేయక పోవడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ కుర్చీ వేసుకుని కడతా అన్నడు.. ఇప్పుడేమో కాంగ్రెసోళ్లు అడ్డం పడుతున్నారంటూ సాకులు చెబుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రాజెక్టులకు మేము అడ్డుపడితే పేదల ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడలేదన్నారు. గత ఎమ్మెల్యేలు దేశిని చిన్నమల్లయ్య, చాడ వెంకటరెడ్డి, బొమ్మ వెంకన్న, ప్రవీణ్‌రెడ్డి హయంలోనే హుస్నాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని వదిలిపెట్టి కుటుంబ సంక్షేమానికి మాత్రమే పరిమితమైందని ఆయన మండిపడ్డారు. అందుకే యావత్ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియకు వచ్చిన ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామాలకు వెళ్లిన తర్వాత గ్రామాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి బూత్‌లో అధిక మెజార్టీ తీసుకువచ్చిన కార్యకర్తలను సన్మానం చేసుకునే విధంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పైనే పోరాడుతుందన్నారు. ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే అన్నారు. ప్రజల సంక్షేమాన్ని వదిలిపెట్టి కుటుంబ సంక్షేమాన్ని మాత్రమే చూసుకుంటుందని ఆయన మండిపడ్డారు. యావతు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ అంటే ఎక్కడ ఉంటది అనే అడిగి పరిస్థితి వచ్చిందని శాసనసభలో ఏనాడు కూడా హుస్నాబాద్ పేరు వినపడలేదన్నారు. గతంలో నన్ను పార్లమెంట్‌కు పంపితే కరీంనగర్ పార్లమెంట్ అంటే ఎంత గౌరవం తీసుకువచ్చానో శాసనభ్యుడిని అయ్యాక హుస్నాబాద్ అంటే కూడా అంతే గౌరవం తీసుకువస్తానని చెప్పారు. ఎక్కడికైనా వెళ్లి మీరు హుస్నాబాద్ అంటే ఓహో మీ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కదా అని గౌరవంగా ఉండేటట్టు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎక్కడికెళ్లిన హుస్నాబాద్ విద్య, రైతులు, పరిశ్రమలు, టూరిజం, వ్యవసాయం అన్ని రకాలుగా అవగాహన కలిగిన నాయకుడిగా రైతు బిడ్డగా విద్యార్థి బిడ్డగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, పున్న లావణ్య, భూక్య సరోజన, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# నీ ముక్కు నేలకు రాస్తావా..

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు. రైతు బరోసా పథకం కింది 15 వేల రూపాయలు ప్రతి ఏటా ఇస్తామన్నారు. ధరణిని బంగాళ ఖాతంలో కలుపుతాం.. పట్టాదారులు ఎలా భూములు అమ్ముకుంటున్నారో పోడు భూములకు సైతం పహాణీలు ఇస్తామన్నారు. బ్యాంక్‌ల్లో లోన్ ఇచ్చే విధంగా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానమే ఆదివాసీ, లంబాడాలను, గిరిజనేతరులను కాపాడుకునేదన్నారు. ధరణిలో బరాబర్ బంగాళఖాతంలో కలిపేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. లంబాడాలు, ఆదివాసీలు రెండు కండ్లు అన్నారు. కేసీఆర్ అబద్దాల కోరన్నారు. సీఎం మతి ఉండే మాట్లాడుతున్నావా? మందేసి మాట్లాడుతున్నావా? అని ప్రశ్నించారు. ధరణి ముసుగులో దందాలు చేస్తున్నారు అందుకే దాన్ని తీసేస్తాయన్నారు. కేటీఆర్, కేసీఆర్ కు చెప్పుతున్న కంప్యూటర్ తెచ్చింది రాజీవ్ గాంధీ అన్నారు. వ్యవసాయ భూముల వివరాలను కంప్యూటరీకరించింది కాంగ్రెస్ పార్టీ.. ధరణి స్థానంలో మంచి పోర్టల్ తీసుకొస్తామన్నారు.

**దొరల తెలంగాణ కావాలా?.. ప్రజల తెలంగాణ కావాలా?.**

రంగారెడ్డి : కాంగ్రెస్ సృష్టించే సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తుండుపల్లిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ మాట్లాడుతూ, దొరల తెలంగాణ కావాలా?.. ప్రజల తెలంగాణ కావాలా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి రూ.4వేల పెన్షన్‌ఇస్తాం. తెలంగాణలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే' అంటూ ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ శంషాబాద్ మండలానికి చేసింది ఏమీ లేదని జాతీయస్థాయిలో శంషాబాద్‌కు పేరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. శంషాబాద్‌కు అంతర్జాతీయ విమానాశ్రయం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఔటర్ రింగ్‌రోడ్‌తో పాటు మెట్రో రైల్, సాఫ్ట్వేర్ కంపెనీలు తెచ్చింది కాంగ్రెస్సేనన్నారు. జీవో 111 పేరుతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలను ప్రతిసారీ మోసం చేస్తూ ఎన్నికలను తెస్తున్నారని తెలిపారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి జీవో 111 ఎత్తివేస్తామంటూ గెలుస్తున్నారన్నారు. బడా నాయకులు ఫామ్ హౌస్లు, విల్లాలు కట్టుకుంటే జీవో 111 వర్తించదు. కానీ అదే పేదోడు చిన్న ఇల్లు కడితే మాత్రం 111 జీవో అడ్డు వస్తుందని రేవంత్ మండిపడ్డారు. 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చినట్టు బీఆర్ఎస్ పార్టీ నిరూపిస్తే రాజేంద్రనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌తో పాటు తాను కూడా నామినేషన్ ఉపసంహరిస్తామని లేదంటే.. 8గంటల విద్యుత్ ఇస్తున్నారని నిరూపిస్తే శంషాబాద్ బస్టాండ్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాస్తావా అంటూ కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు.

## మీరు చూసింది ట్రైలర్ మాత్రమే..

(మొదటిపేజీ తరువాయి)

ఒక్క పౌరుడిగా ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ వచ్చిన తరవాత కేసీఆర్ను ఎంత మంది ఎన్ని మాటలు అన్నారో గుర్తు చేసుకోవాలన్నారు. పరిపాలన రాదు, కరెంట్ ఉండదు ఆంధ్ర వాళ్ళను వెల్లగొడతారు అని, గొడవలు జరుగుతాయి అని అన్నారని.. భూములు విలువ పడిపోతుంది అని కొంత మందికి అనుమానాలు, అపోహలు ఉండేవన్నారు. పరిశ్రమలకు టైం బౌండ్ పర్మిషన్స్ ఇస్తున్నారా అని ఆనాడు సీఎం కేసీఆర్ అధికారులను అడిగితే సరైన సమాధానం రాలేదని మంత్రి కేటీఆర్ చెప్పారు. రెండు రోజులు పాటు పవర్ హాలిడే ఉంటే కార్మికులు ఎలా బ్రతుకుతారు అని అన్నారని.. పవర్ సమస్య ఎంత తీవ్రంగా ఉండే తెలంగాణలో ఆనాడు అని మంత్రి గుర్తు చేశారు. 10 నిమిషాలు కరెంట్ పోతే ఇప్పుడు తట్టుకోలేపోతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం వచ్చారు, పాపం ఆయనకు కరెక్ట్ స్క్రిప్ట్ ఇవ్వలేదు, కర్ణాటకలో 5 గంటలు కరెంట్ ఇస్తున్నాం అంటే కింద ఉన్న వారు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం 3లక్షల 17 వేలు దాకా ఉందన్నారు. 2014కు ముందు నగర శివార్లలో 14 రోజులకు ఒక్కసారి నీరు వచ్చేవి.. ఇప్పుడు రోజూ వస్తున్నాయని మంత్రి చెప్పారు. మా ఆలోచనలు ఇంకా ఉన్నాయని 24 గంటలు నీళ్లు ఇవ్వాలి అనేది ఆలోచన ఉందన్నారు. మీరు చూసింది ట్రైలర్ మాత్రమే ఇంకా చాలా ఉందన్నారు మంత్రి కేటీఆర్. 2014కు ముందు భూములు ధరలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకి పరిశ్రమల వస్తున్నాయంటే స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్లేనని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్థిరత్వం లేకపోతే ముందుగా దెబ్బ తినేది పరిశ్రమలే అంటూ మంత్రి చెప్పారు. అదే వేరే వాళ్ళు వస్తే వాళ్ళు ఢిల్లీకి వెళ్లి వాళ్ళ పర్మిషన్ తీసుకోవాలి, వాళ్ళని ఒప్పించాలంటూ ఆయన స్పష్టం చేశారు. అవినీతి లేకుండా ప్రభుత్వం పరిశ్రమలకు ప్రోత్సాహం అందించిందని పారిశ్రామికవేత్తలకు ఆయన చెప్పారు.

## ఢిల్లీలోకి యాప్- ఆధారిత ట్యాక్సీలపై నిషేధం..

న్యూఢిల్లీ, నవంబర్ 8 : దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యాన్ని అదుపు చేసేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. నిన్న ఏయిర్ పొల్యూష్న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. కాలుష్యంపై హర్యానా, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. పంట వ్యర్థాల కాల్చివేతను ఎలాగైనా అడ్డుకోవాల్సిందే అని నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. దీంతో పాటే ఢిల్లీలో యాప్ బేస్డ్ క్యాబులపై నిషేధం విధించాలని ఆప్ ప్రభుత్వానికి సూచించింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు ఈ రోజు ఢిల్లీ రవాణా మంత్రి గోపాల్ రాయ్ అధికారులతో సమావేశమయ్యారు. ఇతర రాష్ట్రాల యాప్ ఆధారిత క్యాబ్లను ఢిల్లీలోకి నిషేధించారు. నిన్నటి విచారణలో సుప్రీంకోర్టు.. ఢిల్లీలో వివిధ రాష్ట్రాలకు రిజిస్ట్రేషన్లు కలిగిన యాప్ ఆధారిత ట్యాక్సీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని గుర్తించామని, ఒక్కొక్క ప్రయాణికుడు ఒక్కో క్యాబ్ లో వెల్లడాన్ని ప్రశ్నించింది. కాలుష్యాన్ని అదుపు చేయడానికి క్యాబ్లపై చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలెవరూ మోసపోవద్దని, బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, డ్రగ్స్, కమీషన్ల దందాతో కరీంనగర్ అల్లాడుతున్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీల్లోని పేదవర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. రెండోరోజు పాదయాత్రలో భాగంగా 6, 29, 30 పాతబజార్ శివాలయం నుండి కాపువాడ, మంగలివాడ, మారుతినగర్‌లో బండి సంజయ్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజలను కలుస్తున్నానని, వాతావరణం పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో, అంతకంటే రెట్టింపు వ్యతిరేకత కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థిపట్ల ఉందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి గెలవాలని బీఆర్ఎస్ చూస్తోందని, డబ్బులను వెదజల్లుతోందన్నారు. బీఆర్ఎస్ నేతల అరాచకాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని, భూకబ్జాలు, డ్రగ్స్, గంజాయి, కమీషన్ల దందాతో కరీంనగర్‌ను సర్వనాశనం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కరీంనగర్‌ను కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని, ప్రజలంతా బీజేపీకి మద్దతిచ్చి గెలిపించాలని సంజయ్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే అమ్ముడుపోతారని, కేసీఆరే స్వయంగా పైసలిచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని చూస్తున్నారని బండి వ్యాఖ్యానించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోవడం ఖాయమని తేలిపోయిందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బలహీనవర్గాల్లోని పేద వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని, పేద సామాజికవర్గానికి చెందిన నరేంద్రమోదీ ప్రధాని అయ్యారని, తెలంగాణలోని బిసి పేద వ్యక్తి సీఎం అవుతారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో బీసీ వ్యతిరేక డీఎన్ఏ ఉందన్నారు. కేసీఆర్ సర్కార్‌లో బీసీల్లో ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరూ పదవులు పంచుకున్నారన్నారు. కెసిఆర్‌కు ఏ మాత్రం దళిత, బడుగు, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉన్నా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన నేతను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని సవాల్ విసిరారు.

## ఆరు గ్యారెంటీలే కాదు..

(మొదటిపేజీ తరువాయి)

చేతుల్లో హతమైనప్పటికీ దేశం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నాడని తెలిపారు. 6 గ్యారెంటీలకంటే నేను ఇంకో పథకం ఇస్తున్న అదే ప్రశాంతమైన ఖమ్మం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 9న ప్రమాణ స్వీకారం చేయబోతోందని తెలిపారు. మీరందరూ ఆ కార్యక్రమానికి అతిథులుగా రావాలని ఆహ్వానించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది జూలైలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, తుమ్మల నాగేశ్వరరావు ఈ ఏడాది సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలేరు అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే బిఆర్ఎస్ టిక్కెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యేకే కేటాయించారు. దీంతో అసంతృప్తితో ఉన్న తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించింది. ఆ పార్టీ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసుల సోదాలు..



ఖమ్మం: మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో బుధవారం పోలీసులు సోదాలు చేశారు. ఖమ్మంలోని తుమ్మల నాగేశ్వరరావుకు చెందిన రెండు నివాసాల్లో పోలీసులు సోదాలు చేస్తున్నారు. పోలీసులతో పాటు ఈసీ అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. కాగా.. ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35 వేల నకిలీ ఓట్లు వేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మంత్రి అజయ్ ఆదే శాల మేరకు కలెక్టర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు బోసాగ్ ఓట్లను చేర్చారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల కు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తుమ్మల నాగేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు వచ్చిన రెండు రోజుల్లోనే శ్రీసిటీలోని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసులు సోదాలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తనతోపాటు కుటుంబ సభ్యుల ఇళ్లపైనా ఐటీ దాడులు జరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది జూలైలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, తుమ్మల నాగేశ్వరరావు ఈ ఏడాది సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలేరు అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే బిఆర్ఎస్ టిక్కెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యేకే కేటాయించారు. దీంతో అసంతృప్తితో ఉన్న తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించింది. ఆ పార్టీ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కేసీఆర్‌ను గద్దె దింపడమే నా లక్ష్యం

నల్గొండ, నవంబర్ 8 (మనం న్యూస్): 2018 ఎన్నికల్లో కమ్యూనిస్టుల పొత్తు వల్లే ఎమ్మెల్యేగా గెలిచానని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. చండూర్లో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్‌ను గద్దె దింపడం బీజేపీ పార్టీ మోడీ నాయకత్వంతో సాధ్యం అనే నమ్మకంతో పార్టీ మారానని ఈ సందర్భంగా చెప్పారు. బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను చేతిలో పెట్టుకొని లిక్కర్ కుంభకోణంలో కవితను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయన్నారు. తన లక్ష్యం కేసీఆర్ను గద్దె దింపడమేనని, అది బీజేపీతో సాధ్యం కాలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుంది, కేసీఆర్ గద్దె దింపడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తిరిగి సొంత పార్టీకి వచ్చానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టుల వల్లే బీఆర్ఎస్ గెలిచిందన్నారు. పేదల పార్టీ, ఆత్మగౌరవంతో పని చేసే నాయకులు కమ్యూనిస్టులు అంటూ పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో మీ లక్ష్యం బీజేపీ ఓటమి, రాజగోపాల్ రెడ్డి మీద శత్రుత్వం కాదని తెలిసిపోయిందని సీపీఐ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# అభివృద్ధికి నోచుకోని కూరగాయల మార్కెట్

- మార్కెట్ భవన సముదాయం పేరుతో నిధుల దుర్వినియోగం
- బిజెపిని గెలిపిస్తే మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా
- రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి





గోదావరిఖని, నవంబర్ 08, (మనం న్యూస్): గత పాలకుల నిర్లక్ష్యంతోనే కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నోచుకోలేదని రామగుండం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. బుధవారం గోదావరిఖని సీతానగర్ కూరగాయల మార్కెట్ లో రైతులను, వ్యాపారులను కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ భవన సముదాయం పేరుతో గత పాలకులు కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు వర్షా కాలంలో కూరగాయలను నిల్వ చేసుకోవడానికి కనీస వసతులను కల్పించడంలో విఫలమయ్యారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున తనను గెలిపిస్తే. గెలిచిన నెల రోజుల్లో మార్కెట్ ను సుందరీకరణగా తీర్చిదిద్ది దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తానన్నారు. మార్కెట్ లో కూరగాయలను నిల్వ చేసుకోవడానికి సరైన వసతులు లేకపోవడంతో వ్యాపారులు, రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్యంతోనే మార్కెట్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుందని విమర్శించారు. పరిశ్రమలకు నిలయమైన పారిశ్రామిక ప్రాంతంలోని మార్కెట్లో కనీసం తాగడానికి మంచినీరు సైతం అందుబాటులో లేవన్నారు. సామాన్య మహిళగా బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యాపారులను కోరారు. అలాగే నా రాజకీయ జీవితంలో ఎప్పుడు ప్రజల కోసమే పని చేశానని గ్రామాల అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. ఇంతకు ముందు గెలిచిన నాయకులు ఏమి అభివృద్ధి చేశారో ఒకసారి ఆలోచించాలని, బిజెపి తరపున పోటీ చేస్తున్న తనను గెలిపించి మహిళ నాయకత్వం తీసుకురావాలని పిలుపునిచ్చారు. నేను గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం మార్కెట్ వ్యాపారులు సంధ్యారాణిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో కొండపర్తి సంజీవ్, హనుమంతు గౌడ్, రాజు, నరేందర్, రంజిత్, కుమార్, శ్రీనివాస్, ఆకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్‌లో బిఆర్ఎస్ ప్రచారం



శంకరపట్నం, నవంబర్ 08, (మనం న్యూస్) : బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ గెలుపించాలని కోరుతూ తాడికల్ గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్ ఆధ్వర్యంలో 50 మంది మహిళలు, కార్యకర్తలు బుధవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి రసమయిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దొంగల సతీష్, మాజీ అధ్యక్షులు కోడూరి వీరస్వామి, నాయకులు దుబ్బాక శ్రీనివాస్, టింకు, జిన్ను, సత్యం, రాకేష్, మల్లయ్య, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చందర్ గెలవాలని యువజన నాయకుల పాదయాత్ర

జ్యోతినగర్, నవంబర్ 08, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా గెలవాలని, అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మరోమారు ఎమ్మెల్యే కావాలని గులాబీ దండు దీక్ష బూనారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు బుధవారం పాదయాత్ర కు శ్రీకారం చుట్టారు. రామగుండం ఎఫ్సీఐ క్రాస్ రోడ్ నుంచి బయలుదేరిన ఈ పాదయాత్ర ను నియోజకవర్గ ఎన్నికల ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు కోరుకంటి మణిదీప్‌లు ప్రారంభించారు. పార్టీ మహిళా నాయకురాలు విద్యార్థి యువజన నాయకులకు మంగళ హారతులు ఇచ్చి పంపించారు. ఇక్కడి నుంచి బయలుదేరే ఈ పాదయాత్ర కమాన్పూర్ మండల కేంద్రంలోని ఆది వరాహ స్వామి దేవాలయానికి చేరుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రమణారెడ్డి, శ్రీనివాస్, కృష్ణవేణి, నాయకులు దోమ్మేటి వాసు, జడ్సన్, ఇరుగురాళ్ల శ్రావణ్, మేకల అబ్బాస్, చింటు, నిట్టూరి రాజు, మధు, బంటీ పాల్గొన్నారు.

## బిజెపికి బిగ్ షాక్

- బిఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ గడ్డమీది లావణ్య-శ్రీనివాస్



వేములవాడ, నవంబర్ 08, (మనం న్యూస్) : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళా వేములవాడలో భారతీయ జనతా పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బీజేపీ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్ మంగళవారం రోజున పార్టీని వీడి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరగా, వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయపల్లి 13వ వార్డ్ బీజేపీ కౌన్సిలర్ గడ్డమీది లావణ్య-శ్రీనివాస్ బుధవారం రోజున బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.కౌన్సిలర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుర్మట్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మి నరసింహా రావు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముప్పిడి సునంద శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, గజానంద రావు, ఆర్.సి రావు, రామతీర్థపు రాజు, రాజేశం, గోపు బాలరాజు, ఈర్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు

- బీఆర్ఎస్‌లో 100మంది రుద్రవరం మహిళలు, యువకులు



వేములవాడ, నవంబర్ 08, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు సుమారు 100 మంది బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. బుధవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో పొన్నాల రాజు ఆధ్వర్యంలో వారిని బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊరడి రామ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, నాయకులు మెడికల్ రాజిరెడ్డి, కాసర్ల అరుణ్, తాడేం లచ్చయ్య, కూతురు బక్కయ్య, గోనె నాగరాజు, పాల్గొన్నారు.

## 5 నామినేషన్ల స్వీకరణ

జ్యోతి నగర్, నవంబర్ 08(మనం న్యూస్): రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో 5 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో న్యూ ఇండియా పార్టీ తరుపున వేముల అశోక్ రెండవసారి, స్వతంత్ర అభ్యర్థి లింగాల శంకర్, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థిగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున మంచికట్ల దయాకర్ రెండు నామినేషన్ లు మొత్తంగా 5 నామినేషన్ లు దాఖలు చేశారని తెలిపారు.

## ఊపిరి ఉన్నంత వరకు రామగుండం అభివృద్ధి కోసం పని చేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్
- పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు



గోదావరిఖని, నవంబర్ 08, (మనం న్యూస్): తన ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం గోదావరిఖని గణేశ్ నగర్ కు చెందిన గొర్రె సతీష్ యాదవ్, రమేష్ రెడ్డి, ఇరుపాల మీనేష్ ,కుమారస్వామి, సింగవేణి తిరుపతి, అప్పల సత్తయ్య, గొర్రె కుమార్, క్రాంతి, వెంకట్, కృష్ణ, చంద్రం, మెడికల్ కృష్ణ, గడ్డి కుమార్ లు మక్కాన్ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలను ఇంటింటికి వెళ్లి కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసన సభ్యులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడనుకుంటే దోపిడి చేస్తున్నడాని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ఎవరైన ప్రశ్నిస్తే ఒత్తిడి చేయడం, బెదిరించడం, కేసులు పెట్టడం జరుగుతుందని విమర్శించారు. రామగుండం ప్రాంతం ఒకప్పుడు పెద్ద నగరంగా ఉండేది, కానీ ఇప్పుడు బొందల గడ్డగా మారడంతో ఈ ప్రాంతంలో వ్యాపారాలు జరుగక ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. పాపం అని ఓటు వేస్తే మనకు శాపంగా మారాడాని అన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొందామని చూస్తున్నాడని అన్నారు. ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి... నాకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి కుటుంబానికి 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులు మహిళలు ఉచిత ప్రయాణం, ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, ఉమ్మెత్తల దేవేందర్ రెడ్డి, మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి బషీర్



వెల్గటూర్, నవంబర్ 08, (మనం న్యూస్) : కల్వకుంట్ల కుటుంబం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని లక్ష్మన్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరు క్రుషి చేయాలని కాంగ్రెష్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి బషీర్ పేర్కొన్నారు. బుధవారం ఎండపల్లి మండలంలో నిరాజారాంపల్లి, పాతగూడూరు గ్రామంలో గడపగడపు కాంగ్రెస్ పార్టి ప్రచారంలో భాగంగా అడ్లూరి లక్ష్మన్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి పథకాలను కాపి కొట్టిన ఘనత కేసిఆర్కే చెల్లుతుందని విమర్శించారు. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని కేంద్రం నివేదిక ఇచ్చిందని, కమీషన్లు మీద ఉన్న శ్రద్ధ పేదల సంక్షేమం మీద లేదని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరి వెన్నంటి ఉండే నాయకుడు లక్ష్మన్ కుమార్‌ను గెలింపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి, ఎంపిటీసీలు లక్కాకుల శ్రీనివాస్, రంగు తిరుపతి, జాడి రాజేశం, చెన్న పోన్నం, ఎండి అభి, బాలింగు నర్సయ్య, రవీంధర్, అనిల్, అశోక్, రాజేందర్, చంద్రమౌళి, అంజాద్, అప్సర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం



జమ్మికుంట, నవంబర్ 08, (మనంన్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరు సదయ్య అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోనీ 7వ వార్డు దుర్గా కాలనీలో గడుప గడుపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రతి కుటుంబంకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రజకు అందజేయడం జరుగుతుందని ఓటర్లకు ప్రచారం చేస్తున్నారు. ఇచ్చే ఆరు పథకాలకు 'గ్యారంటీ ఇస్తుందని ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఆయన తెలిపారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. 7వ వార్డ్ ఇంచార్జి చిన్నింటి నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 1వ,2వ,3వ,7వ,14వ,16వ వార్డులలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్‌ని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, పోతుల శ్రీనివాస్, గడ్డం రమేష్, ఎడ్ల మహేందర్, గుర్రపు ప్రవీణ్, లోకిని అంజీ తదితరులు పాల్గొన్నారు.

## సంపుకుంటారో.... సాదుకుంటారో

- దొరల అహంకారాన్ని అణచి వేసేందుకు వస్తున్నా
- ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి
- 40ఏళ్లుగా జరగని అభివృద్దిని చేసి చూపిస్తా
- జగిత్యాలను శాంతికి నిలయంగా మారుస్తా
- జగిత్యాల బిజేపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి
- జగిత్యాలలో నామినేషన్ దాఖలు చేసిన బిజేపి అసెంబ్లీ అభ్యర్థి డా.బోగ శ్రావణి
- భారీగా తరలివచ్చిన బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు




జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 08, (మనం న్యూస్) : దొర అహంకారాన్ని అణిచివేసేందుకు వస్తున్నా నన్ను సంపుకుంటారో సాదుకుంటారో మీ ఇష్టం ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి 40 ఏళ్లుగా జరగని అభివృద్ధిని చేసి చూపిస్తా అల్లరి మూకలను దూరం చేసి జగిత్యాలను శాంతికి నిలయంగా మారుస్తా అని జగిత్యాల మున్సిపల్ మాజి చైర్పర్సన్ జగిత్యాల బిజేపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంగా జగిత్యాల అసెంబ్లీ బిజేపి అభ్యర్థిగా తన నామిననేషన్‌ను దాఖలు చేశారు. జగిత్యాల పట్టణంలోని క్రుష్ణానగర్‌లో గల తమ నివాసం నుంచి భారీ సంఖ్యలో బిజేపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులతో కలిసి జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ముందుగా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా కొత్త బస్టాండ్ వరకు వచ్చారు. అక్కడ నిజామాబాద్ ఎంపి, కోరుట్ల బిజేపి అసెంబ్లీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌తో కలిసి కొత్త బస్టాండ్ నుంచి టవర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ బిజేపిని భారీ మెజారిటితో గెలింపించాలని కోరుతూ ప్రజలను అభ్యర్థించారు. అనంతరం జగిత్యాల బిజేపి అసెంబ్లీ అభ్యర్థి డా.బోగ శ్రావణి మాట్లాడుతూ రోజులు, వ్యక్తులు, విధానాలు మారుతున్నాయని ప్రజలు కూడా జగిత్యాలలో మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఆ మార్పు బిజేపితోనే సాధ్యమని అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో గతంలో జరిగిన ఉగ్రదాడుల్లో జగిత్యాలలో ఉగ్రమూలాలు ఉండేవని ఇప్పటివరకు పాలించిన వారే వారిని పెంచి పోషించారని అన్నారు. ఎన్ఐఏ సోదాలు కూడా జరిగాయని గుర్తు చేశారు. పిఎఫ్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలను పెంచే పోషించలేదా అని ప్రశ్నించారు. జగిత్యాలకు 40 ఏళ్లుగా ఇప్పటివరకు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రస్తుత ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ 2014లో అనదికారంగా 2018 లో అధికారికంగా పనిచేసి రజకారుల పాలనను తలపించారన్నారు. మార్పు కోసం తాను వస్తున్నానని, వారిలాగా నేను డబ్బులు పంచలేదని, కాని ప్రజల కన్నీరు మాత్రం చూస్తానని ప్రజల బిడ్డగా ఉంటానని అన్నారు.

## అట్టహాసంగా సతీష్‌కుమార్ నామినేషన్ దాఖలు

- కదిలివచ్చిన వేలాది మంది జనం
- రేణుక ఎల్లమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజల
- గులాబీమయమైన హుస్నాబాద్




చిగురుమామిడి, నవంబర్ 08, (మనం న్యూస్) : హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ బాబు బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. వేలాది మందిగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణుల మధ్య హుస్నాబాద్‌లో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణమంతా గులాబీ జెండాలతో నిండిపోయింది. అంతకుముందు హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించిన సతీష్ కుమార్, నామినేషన్ పత్రాలను అమ్మవారి ముందుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ ఆలయం నుండి పాదయాత్రగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని ఆర్డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెనిషాలంకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తానని నమ్మించి బంగారం చోరీ





చిగురుమామిడి, నవంబర్ 08, (మనం న్యూస్): ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తానని నమ్మించి ఓ వృద్ధురాలి నుంచి బంగారం కాజేసిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కొండాపూర్ గ్రామానికి చెందిన దరిపెల్లి లచ్చవ్వ గ్రామంలో ఒంటరిగా నివసిస్తోంది. ఒక వ్యక్తి ఆమె వద్దకు వచ్చి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇప్పిస్తానని, ఫొటో తీయాలని పేర్కొన్నాడు. చెవులకు ఉన్న బంగారు కమ్మలు ఫొటోలో కనిపిస్తే గ్యాస్ కనెక్షన్ రాదని తెలిపి వాటిని తొలగింపజేశాడు. గ్యాస్ కనెక్షన్ వేరే రూమ్‌లో పెట్టాలని చెప్పగా, ఆమె వేరే రూమ్‌లోకి వెళ్లగానే చెవుల కమ్మలు తీసుకొని సదరు వ్యక్తి పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిగురు మామిడి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఘటనా స్థలంలోని సిసి కెమెరాలు పరిశీలించగా సుందరగిరి నుండి పల్సర్ బైక్ పైన సదరు వ్యక్తి వచ్చినట్లు, పది నిమిషాల్లో తిరిగి హుస్నాబాద్ కు వెళ్లినట్లుగా గ్రహించారు. చోరికి పాల్పడిన వ్యక్తి వచ్చిన బైక్‌కు ఎలాంటి నంబరు లేదని, చోరి చేసిన వ్యక్తి బ్లూ కలర్ షర్ట్, వైట్ కలర్ పాయింట్ పింక్ కలర్ స్లిప్పర్లు వేసుకున్నట్లు గుర్తించారు.

# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగానికి బ్యాంకర్లు సహకరించాలి

- అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలపై కట్టుదిట్టమైన నిఘా
- ప్రతి రోజు అధిక లావాదేవీలపై నివేదిక తప్పనిసరి
- బ్యాంక్ లావాదేవీలపై బ్యాంకర్లతో సమావేశం
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్



పెద్దపల్లి, నవంబర్ 08, (మనం ప్రతినిధి): ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగానికి బ్యాంకులు సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సక్రమంగా నిర్వహణకు మూడు నియోజక వర్గాల పరిధిలో స్టాటిక్ సర్వేలైన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. బ్యాంకు ఖాతాలో నుండి డబ్బు బదిలీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలని, ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగానికి బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బ్యాంకు లావాదేవీలపై సైతం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, బ్యాంకు ఖాతా నుంచి తరుచుగా లావాదేవీలు జరిగితే వాటిని పరిశీలించాలని, ఒకేసారి పెద్ద మొత్తంలో విత్ డ్రా జరిగిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. బ్యాంకులావాదేవీలలో అధిక సంఖ్యలో ఖాతాలకు ఒక ఖాతా నుంచి డబ్బు వెళ్లడం, ఒక ఖాతా నుంచి తరచుగా డబ్బు విత్ డ్రా చేయడం వంటి వాటిని నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి శ్రీమాల, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, నాబార్డ్ ఏజీఎంఎన్.జయప్రకాష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదినవేడుకలు



వీణవంక, నవంబర్ 08, (మనం న్యూస్): ఏఐసిసి సభ్యులు, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినము సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్ర భగవాన్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు వీరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాదాసి సునీల్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అజయ్, గ్రామశాఖ అధ్యక్షుడు పెద్ది సంపత్‌రెడ్డి, యాదగిరి, ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సంపత్, తిరుమలేష్, గడ్డం కుమార్, రసీద్, సమ్మిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, దిలీప్, హరీష్‌రెడ్డి, అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపిని గెలిపిస్తే అర్హులందరికి పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు ఇప్పిస్తా

- అన్నపూర్ణమ్మ



బీంగల్, నవంబర్ 08, (మనం న్యూస్) : బాల్కొండ నియోజకవర్గంలో బిజేపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కమ్మర్‌పల్లి మండలం మానాల, బడి తాండ, దెగావత్ తాండ గ్రామంలో ప్రచారం నిర్వహించిన మాజి ఎమ్మెల్యే, బాల్కొండ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మానాల గిరిజన సోదరులు పోడు భూములు పట్టాల కోసం 750 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 250 మందికే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మానాల ప్రజల సౌకర్యార్థం కోసం నిర్మించిన 30 పడకల ఆసుపత్రిలో కేవలం 10 పడకలు కూడా లేకుండా కనీసం శాశ్వత వైద్యున్ని కూడా ఇప్పటికి నియమించకపోవడం మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేతకాని తనానికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు కొత్తగా గ్యారంటీల పేరుతో వస్తున్నారని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని ఆ మోసగాళ్లని నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారామని గ్యారంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాల్కొండలో బిజేపిని గెలిపిస్తే అర్హులందరికి ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామి ఇచ్చారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల అక్రమ అవినీతిపాలన పోవాలంటే బాల్కొండలో బిజేపిని గెలింపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ల సంజీవ్, గంగాధర్, గంగనర్సయ్య, రమేష్, సంతోష్, బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నిజామాబాద్, నవంబర్ 08, (మనం న్యూస్) : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ కాంగ్రెస్ భవన్ నందు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చిన్న కార్యకర్త స్థాయి నుండి ఎంతో కష్టపడి పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి నేడు రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులు అయ్యారని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్ల్పపుడు అందుబాటులో ఉంటూ అండగా ఉంటూ ధైర్యాన్ని నింపిన నాయకుడని, రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ మరెన్నో పదవులు చేకూరాలని వారు అన్నారు. నవంబర్ 30వ తేదిలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు రామర్తి గోపి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి విపుల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, కార్పోరేటర్ ఘడుగు రోహిత్, నరాల నిహాల్, చింటు, శోభన్, ఆవీణ్, వహీద్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే వ్యక్తిని.. ఆశీర్వదించి ఒకసారి అవకాశం ఇవ్వండి

- గెలిచి మీ రుణం తీర్చుకుంటా..
- హుజురాబాద్‌కు, ఢిల్లీకి రాజునైనా వీణవంకమండల బిడ్డనే
- మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆరే..
- ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



వీణవంక, నవంబర్ 08, (మనం న్యూస్): కష్టపడే వ్యక్తిని ఆశీర్వదించి ఒకసారి అవకాశం ఇవ్వండి..గెలిచి మీ రుణం తీర్చుకుంటాన ని, హుజురాబాద్‌కు, ఢిల్లీకి రాజునైనా వీణవంకమండల బిడ్డనేనని, మూడవసారి ముఖ్యమంత్రి కెసీఆరేనని ,తెలంగాణ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఘన్ముక్ల, మల్లన్నపల్లి, బ్రాహ్మణపల్లి, రెడ్డిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ ప్రచార సభలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎలాంటి వసతులు లేక ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామో మనందరికి తెలుసునని ఇంకా మరిచిపోలేదని గుర్తు చేశారు .ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్నీ వర్గాల ప్రజలకు అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రూ. 200ల ఉన్న పింఛన్‌ను కేసీఆర్ ప్రభుత్వం రూ.2000లు చేసిందని, వికలాంగులకు రూ.500లు ఉన్న పింఛన్ రూ.4000లు చేసిందని గుర్తు చేశారు. ఒంటరి మహిళలకు కూడా పింఛన్ ఇచ్చిన మనముఖ్యమంత్రి కెసీఆర్ అని, ఆడపిల్లకు వివాహాలు చేస్తే మేనమామలు సహాయం చేస్తారో చేయరో తెలియదుకానీ ముఖ్యమంత్రి కెసీఆర్ మాత్రం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఒక లక్ష నూటపదహారు రూపాయలు అందజేస్తున్నారని గుర్తు చేశారు. 70 కోట్ల రూపాయలతో కల్వల ప్రాజెక్టును నిర్మించి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. ఎవరు అవునన్నా కదన్నా మూడవసారి ముఖ్యమంత్రి అయ్యేది కెసీఆర్ అని అన్నారు. మీ కళ్ళ ముందు తిరిగిన బిడ్డను.. మీ చేతుల్లో పెరిగిన బిడ్డను మీరే కాపాడుకోవాలని కోరుతున్నానన్నారు.ఢిల్లీకి రాజునైనా ఘన్ముక్లకు మ్రాతము కొడుకునే నని దయచేసి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని మీకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని, మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి, నాయకులు వాలా బాలకిషన్‌రావు, నల్ల మమత తిరుపతిరెడ్డి, జున్నూతుల సునీత మల్లారెడ్డి, గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, బండ సుజాత కిషన్‌రెడ్డి, పోతుల నర్సయ్య, చదువు జితేందర్‌రెడ్డి, కామిడి కావ్య శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి శరత్‌రెడ్డి, గాజుల రవీందర్, గాజుల దావీద్, తాడిచెర్ల కొమురయ్య, ముత్తయ్య, పర్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ హయాంలోనే ఉచిత విద్యుత్

- కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు విప్పని కేసీఆర్
- ధరణి లోపాలను సవరిస్తాం..
- ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



పెద్దపల్లి, నవంబర్ 08, (మనం ప్రతినిధి): నిరంతర విద్యుత్‌ను రైతులకు ఇవ్వాలని నాటి కాలంలోనే కాంగ్రెస్ పార్టీ దూర దృష్టితోనే ఆలోచన చేసి ఏర్పాటు చేసిందని ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆరకే గార్డెన్లో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సభల్లో సీఎం కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్‌పార్టీపై విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆనాడే అధికారంలో ఉన్న సమయంలోనే కరెంట్ ఇబ్బందులు రాకుండా ముందుచూపుతోనే స్టేట్ గ్రిడ్ సెంట్రల్ గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. రైతాంగం విషయంలో, ఉచితంగా విద్యుత్‌ను అందించాలని కాంగ్రెస్ పార్టీ ఏడు గంటల విద్యుత్‌ను అందించామన్నారు. రైతులకు పరిశ్రామిక వేత్తలకు విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా జైపూర్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు భూపాలపల్లి థర్మల్ ఫవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ సూఫర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మంజూరు చేసిందని గుర్తుచేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ చెప్పుకోవడానికి పథకాలు ఏమిలేవని కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి నూతన రెవెన్యూ చట్టం తీసుకురావాలని కాంగ్రెస్‌పార్టీ ఆలోచన విధానం చేస్తుందే తప్పా భూములు పోతాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎవరి భూమి ఎక్కడికి పోదని ధరణిలో ఉన్న లోపాలను సవరిస్తామని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై సీఎం కేసీఆర్ ఎందుకు నోరు విప్పకపోవడం అవివేకమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాధనం వృథా అయినప్పటికి కేసీఆర్ పెద్దపల్లి, మంథని సభలలో ఏమి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమగ్రత, సేవలకు ప్రతీక ఎన్ఎస్ఎస్

- ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా



లక్సెట్టిపేట్, నవంబర్ 08, (మనం న్యూస్): జాతీయ సమగ్రత, సేవలకు ప్రతీక ఏన్ ఎస్ ఎస్ అని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ అకడమిక్ ఎడ్యుకేషన్ తో పాటు సామాజిక సేవ ఎంతో ముఖ్యమన్నారు. ఏన్ ఎస్ ఎస్ అనేది జాతీయ సమగ్రత, సేవా భావాన్ని కలిగించడంలో ప్రథమ స్థానంలో ఉంటుందని గుర్తు చేశారు. సమాజంలో మంచి మార్పులు జరగాలంటే ఏన్ ఎస్ ఎస్ వాలంటీర్లతో పాటు పౌరుల భాగస్వామ్యం కూడా అవసరం ఉంటుందని వివరించారు. సమాజసేవలో సీ సీ ఈ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వర్క్ షాప్ కళాశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వాలంటీర్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తర్వాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమీప ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యార్థులకు చదవడం, రాయడంలో శిక్షణ అందజేయడం జరుగుతుందని వివరించారు.ఈ ప్రోగామ్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి గంగయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం కుమారస్వామి, కళాశాల కల్చరల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ టీ సురేష్, స్టాఫ్ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మద్యం నిల్వలపై గట్టి నిఘా ఉంచాలి

- మద్యం అమ్మకాలు మరియు స్టాక్ పరిశీలించాలి
- మద్యం స్టాక్ నిల్వలపై ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశం
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, నవంబర్ 08, (మనం ప్రతినిధి): జిల్లాలో ఉన్న మద్యం షాపులలో మద్యం నిల్వలపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఎక్సైజ్ శాఖ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు జిల్లాలో అధికంగా మద్యం డంప్ అయ్యే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి మద్యం షాపులో ఉన్న మద్యం స్టాక్‌పై నిఘా పెట్టాలని, గత సంవత్సరంలో పోల్చినప్పుడు మద్యం అమ్మకాలు పెరగకపోయినా, చాలా వరకు మద్యం షాపులలో మద్యం స్టాక్ అధికంగా ఉందని అన్నారు. ప్రతి మద్యం షాపుకు కేటాయించిన స్టాక్ వివరాలు ప్రతిరోజూ పరిశీలించాలని, మద్యం ఎక్కడ డంప్ చేస్తున్నారో కూడా పరిశీలించాలని అన్నారు. ప్రతి రోజు మద్యం షాపులో జరుగుతున్న మద్యం అమ్మకాలు, స్టాక్ వివరాలు బ్రాండ్ వారిగా పరిశీలించాలని సూచించారు. ఈసమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పొన్నం ప్రత్యేక పూజలు

- నామినేషన్ ధాఖలు చేసిన పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి, నవంబర్ 08, (మనం న్యూస్): కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ బుధవారం నామినేషన్ పత్రాలతో హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి స్వయంభు రాజరాజేశ్వర స్వామి పాద సన్నిధిలో అలాగే హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ పాదపద్మముల చెంత నామినేషన్ దాఖలు పత్రాలను పెట్టి స్వామి వారిని రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటుపిమ్మట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా హుస్నాబాద్ ప్రధాన వీధుల గుండా పాదయాత్రగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలిరాగా మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డిలు పొన్నం ప్రభాకర్ అండగా కలిసి హుస్నాబాద్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖన పత్రాలు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెనిషాలోమ్ అధికారికి నామినేషన్ దాఖలు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రచార కమిటీ సహ చైర్మన్‌గా పెద్దెల్లి ప్రకాష్ నియామకం



గోదావరిఖని, నవంబర్ 8, (మనం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ప్రచార కమిటీ సహ చైర్మన్ గా గోదావరిఖనికి చెందిన పిసిసి సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్‌కు బుధవారం గాంధీ భవన్లో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బి మహేష్ కుమార్ గౌడ్, నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణలో త్వరలో ఎఐసిసి అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు, పర్యటించనున్న తరుణంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా, పెద్దెల్లి ప్రకాష్ పనిచేయాలని సూచించారు. కాగా తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ లకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేటీఆర్‌కు మద్దతు తెలిపిన సిరిసిల్ల న్యాయవాదులు




సిరిసిల్ల, నవంబర్ 08, (మనంన్యూస్): సిరిసిల్ల న్యాయవాదులు స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయిన కేటీఆర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నాడు రాళ్ళు రప్పలతో ఆకలి మంటలు ఆత్మహత్యల తో వుండే తెలంగాణ నేడు ఆకుపచ్చ తెలంగాణ,ఆత్మహత్యలు లేని తెలంగాణ గా మారిందని న్యాయవాదులు అన్నారు. బీసీ లు మీ దృష్టి లో బలహీన వర్గాలు అయితేతమ దృష్టి లో బలమైన వర్గాలు తెలంగాణ వచ్చాక ఎస్సీ బీసీ లకు అనేక సంక్షేమ పథకాలను ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కొత్త కోర్టులని ఏర్పాటు చేయడం జరిగిందని కక్షి దారులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తంగల్ల పల్లి వెంకట్ బొద్దుల రాజేష్ లక్కికిషోర్ కడగండ్ల తిరుపతి సుమన్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి బషీర్



వెల్గటూర్, నవబర్ 08, (మనం న్యూస్): కల్వకుంట్ల కుటుంబం కమిషన్ల కోసమే కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని లక్ష్మణ్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి బషీర్ పేర్కొన్నారు. బుధవారం ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి,పాత గూడూరు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను కాపీ కొట్టిన ఘనత కేసీఅర్ కే చెల్లుతుందని విమర్శించారు. లక్షల కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని కేంద్రం నివేదిక ఇచ్చిందని, కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ పేదల సంక్షేమం మీద లేదని దుయ్యబట్టారు, ప్రతి ఒక్కరి వెన్నంటి ఉండే నాయకుడు లక్ష్మణ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు లక్కాకుల శ్రీనివాస్, రంగు తిరుపతి, జాడి రాజేశం, చెన్న పొన్నం, ఎండి అభి, బాలింగు నర్సయ్య, రవీందర్, అనిల్, అశోక్ రాజేందర్ చంద్రమౌళి, అంజాద్ హాజీ, అఫ్సర్, హాజీ,

## కేసీఆర్ సభను సక్సెస్ చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

- మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



మంథని, నవంబర్ 08, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంథనిలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చి సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి ఇరువై ముప్పై వేల మంది మాత్రమే వస్తారని అంచనా వేశామని, కానీ ఆరవై వేలకుపైగా ప్రజలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఎంతో కష్టపడి సభకు తరలివచ్చారని, ఒక్కో వాహనంలో మోతాదుకు మించి రావడం శుభపరిణామమేన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి సీఎం సభ సక్సెస్‌లో భాగస్వాములయ్యారని ఆయన కొనియాడారు. సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావడం, ప్రజలను సమీకరణకు కృషి చేసిన పార్టీ శ్రేణులను ఆయన అభినందిస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు

- ఘనంగా నిర్వహించిన కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ శ్రేణులు



కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 08, (మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావులు నూరేళ్ల జీవించాలని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని హరిహర క్షేత్రం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అర్చనలు చేయడం జరిగింది. అనంతరం బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజనవేన సత్తయ్యయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి, కాల్వశ్రీరాంపూర్ గ్రామశాఖ అధ్యక్షులు అల్లంల దేవేందర్ యాదవ్, సర్పంచ్ ఓరుగంటి కొండయ్యగౌడ్, యూత్ అధ్యక్షులు రానవేన క్రాంతి కుమార్, ఇప్పలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జిల్లాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు చెర్ల కుమార్, మాజీ సర్పంచులు మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి పొట్టాల మొండయ్యగౌడ్, సాధన వేన కొమురయ్య, గోచాల సదానందంగౌడ్, నాయకులు రానవైనా శ్రీనివాస్, బంగారు రమేష్, కలవల శ్యామ్, ఎనగంటి నవీన్, ఆషాడపు సురేష్,దాగేటి రామచంద్రం,ఆయా గ్రామాల కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి

- బిసి సంఘాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు పిల్లి శేఖర్



మంథని, నవంబర్ 08, (మనం న్యూస్): బీసీ బిడ్డని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బహుజన సేవా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్, బీసీ సంఘాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు పిల్లి శేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే క్రమంలో మంథనిలో బహుజన వాదాన్ని ముందుకు తీసుకు వెళుతున్న బీసీ నాయకుడు పుట్ట మధుకు తెలుపుతున్నామని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీ జనాభా కలిగి ఉన్నదని ప్రజలకు పుట్ట మధు రూపంలో ఒక సువర్ణ అవకాశం దొరికినందన్నారు. వారిని ఎమ్మెల్యేగా గెలిపించి చట్టసభల్లోకి పంపి బహుజన వాదాన్ని గెలుపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు తక్కువ శాతంలో వివిధ పార్టీలు అవకాశం కల్పించాయన్నారు. బీసీ వ్యక్తులు ఎక్కడ పోటీచేసిన తమ మద్దతు ఉంటుందన్నారు. మంథనిలో పుట్ట మధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పించారని వారిని ఎమ్మెల్యేగా గెలిపించి బీసీ వాదాన్ని ముందకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్ గౌడ్,బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి మధుకర్, శేఖర్, సమ్మన్న, జక్కుల సతీష్‌రెడ్డి, రెడ్డి శేఖర్, పాల్గొన్నారు.

# ఆరెపల్లి మోహన్ పక్కా లోకల్

- ఆయనను గెలిపిస్తే మానకొండూరు సమగ్రాభివృద్ధి
- కమీషన్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేను సాగనంపండి
- రేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చేది కేంద్రమే
- అబద్దాల బిఆర్ఎస్ నేతలను గల్లాపట్టి నిలదీయండి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్





మానకొండూరు, నవంబర్ 08, (మనం న్యూస్) : ఆరెపల్లి మోహన్ పక్కా లోకల్.. రాబోయే ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తేనే మానకొండూరు నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది కమీషన్ల ఎమ్మెల్యేగా పేరుగాంచిన రసమయి బాలకిషన్‌ను మీ ఓటుతో సాగనంపండి ప్రజలందరి సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న బిజెపికి మద్దతిచ్చి మోహన్‌కు ఘన విజయాన్ని అందించండి అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ నామినేషన్ కార్యక్రమానికి బండి హాజరయ్యారు. ఈ సందర్భంగా మానకొండూరు చెరువు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం భారీ ఎత్తున హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మానకొండూరులో రోడ్ల సమస్య కంటే సిట్టింగ్ ఎమ్మెల్యేనే అతిపెద్ద సమస్య అని, ఆయనను ఓడిస్తేనే ప్రజలకు మనశ్శాంతి లభిస్తుందని వ్యాఖ్యానించారు. మానకొండూరులో జాతీయ రహదారిని విస్తరించాలని ఎప్పటి నుండో కోరుతుంటే ఎమ్మెల్యే పట్టించుకోలేదని, తానే కేంద్రంతో మాట్లాడి 20 కోట్లు తీసుకొచ్చి మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. అదే సమయంలో జాతీయ రహదారిని విస్తరించేలా కేంద్రాన్ని ఒప్పించి ప్రధానమంత్రి మోదీతో విస్తరణ పనులకు శంకుస్థాపన చేయించినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులిస్తోంది కేంద్రమేనని, పేదలందరికీ ఉచితంగా బియ్యం అందిస్తోందని, మరో ఐదేళ్లపాటు ప్రజలందరికీ ఉచితంగా బియ్యం ఇస్తామని మోదీ ప్రకటించారన్నారు. ఇకపై ఉచిత బియ్యం మేమే ఇస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెబితే గల్లా పట్టి నిలదీయండని, తగిన బుద్ధి చెప్పండని పిలుపునిచ్చారు. గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనులకు నిధులిస్తోంది కేంద్రమేనని, మొక్కల పెంపకం, రైతువేదికలు మొదలు స్మశాన వాటికల నిర్మాణం దాకా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రమే నిధులిస్తోందని, అయినా సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నేతలు తామే ఆ పనులు చేస్తున్నట్లు అబద్ధాలు చెబుతున్నారని బండి వ్యాఖ్యానించారు. ఇక్కడ ఎమ్మెల్యే మీకు ఎన్ని ఇండ్లు ఇచ్చారో చెప్పాలి? ఎంతమందికి రేషన్ కార్డులిచ్చాడో చెప్పాలని ప్రజలను అడిగారు. కమీషన్లకే పరిమితమై ప్రజలను గాలికొదిలేసిన రసమయికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే వాళ్లు మళ్లీ పోయేది బీఆర్ఎస్ లోకేనని, ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌కు ఓట్లేస్తే అవన్నీ మురిగిపోయినట్లేనని అన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని లూటీ చేయాలని చూస్తున్నారని సంజయ్ ఆరోపించారు. ఆ మూడు పార్టీలను బొందపెట్టి, దేశం కోసం, ధర్మం కోసం కాషాయ జెండా ఎత్తి పోరాడుతున్న బీజేపీకి మద్దతివ్వాలని కోరారు. పేదల కోసం యుద్ధం చేస్తున్న బీజేపీని ఆదరించాలని, ఆరెపల్లిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎడ్ల జోగిరెడ్డితోపాటు బిజెపి, దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దండం పెట్టి అడుగుతున్న.. ఒక్క అవకాశమివ్వండి

- బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, నవంబర్ 08, (మనం న్యూస్): అమ్మ, అక్క, చెల్లి మీకు దండం పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి.. ఇరవై ఏళ్లుగా చేయని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అభ్యర్థించారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 1, 2వ వార్డులలో, మండలంలోని పాపయ్యపల్లి, బిజిగిరి షరీఫ్, నాగంపేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతు రుణమాఫీ, రైతులకు వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందించి రైతుబిడ్డగా పేరుగాంచారన్నారు. గత 20 సంవత్సరాలుగా ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఉప ఎన్నికల కష్టకాలంలో కూడా గెలిపిస్తే కనీసం రెండున్నర సంవత్సరాలుగా ఒక్కసారి కూడా నియోజవర్గానికి రాకపోవడం బాధాకరమన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదు సంవత్సరాలలోపు హుజురాబాద్ నియోజకవర్గాన్ని సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలలో హుజురాబాద్‌ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీకోసమే సేవసేవ చేస్తున్నానని, ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసుకునే అవకాశం ఉంటుందని వేడుకున్నారు. పేదోళ్ల కోసం కేసీఆర్ కొత్త మేనిఫెస్టోను రూపొందించారని అన్నారు. మేనిఫెస్టోలో ముఖ్యంగా రెండు వేల పెన్షన్ రూ5000 చేస్తామని, వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6వేలకు పెంచనున్నామనీ తెలిపారు. మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతినెల 3000 రూపాయలు ఇవ్వనున్నామని, అలాగే గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం 400కే అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచనున్నామని, కెసిఆర్ ధీమా ఇంటింటికి భీమా అనే పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ఇంట్లో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి 5లక్షలు ప్రభుత్వం తరపున అందిస్తామన్నారు.



మీ ఆడబిడ్డగా కొంగు చాపి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి...

**కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి**

గత 15 సంవత్సరాలుగా తాము ప్రజాసేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని, ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలంటూ కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి కోరారు. మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న ఒక్క ఆవకాశం ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో మీకు సేవ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేశిని స్వప్న కోటి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్ పలు వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న మారేపల్లి బిక్షపతి పాపయ్యపల్లి సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదయ్య నాగంపేట సర్పంచ్ చందుపట్ల స్వాతి చిన్ని కృష్ణారెడ్డి శాయంపేట గ్రామ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

- మంథనిని అభివృద్ధి చేసి చూపిస్తాం
- కాంగ్రెస్,బిఆర్ఎస్,పార్టీల అభివృద్ధి శూన్యం
- మధ్యప్రదేశ్ బిజేపి ఇంచార్జ్ పోల్సని మురళిధర్‌రావు



మంథని, నవంబర్ 08, (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు అధ్యక్షతన బుధవారం బిజెపి పార్టీ మంథని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధులుగా బిజేపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ పోల్సాని మురళీధర్ రావు, కర్ణాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్, మైసూర్ ఎమ్మెల్సీ శశిల్, మంథని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ మంథని ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యం అని నీతినిజాయితీ గల బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డికి మంథని ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇచ్చి మంథనిలో బిజెపిని గెలిపిస్తే మంథని తలరాత మారుస్తాడని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పార్టీలు అని బిజేపి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు మేలు చేస్తుందన్నారు. బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మంథనిలో సునీల్‌రెడ్డిని గెలిపించాలన్నారు. మంథని నియోజకవర్గ ప్రాంతానికి ఒక హాస్పిటల్,ఒక పరిశ్రమ,మెడికల్ కాలేజ్ తీసుకురాని అసమర్థ నాయకులను మళ్లీ ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు,బడుగు బలహీన వర్గాలకు అందుతాయనీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పథకాలు కేవలం కార్యకర్తలకు మాత్రమే చెందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ మొత్తంలో ఎన్నో స్కాంలకు నిలయంగా మారిపోయిందనీ తెలిపారు. నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా పనిచేస్తున్నారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ వెంకటేస్ గౌడ్, మంథని అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతికుమార్, అసిఫాబాద్ ప్రబారి ఖ్యాతం వెంకటరమణ, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



మంథని, నవంబర్ 08, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గానికి కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని మంథని మండల పరిషత్ అధ్యక్షుడు కొండ శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐల ప్రసాద్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిన్నటి ప్రజా ఆశీర్వాదం సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన బిడ్డను గెలిపించాలని ఆనడం హాస్యాస్పదంమన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీసీ సామాజిక వర్గానికి ఎంత మందికి టికెట్ ఇచ్చారో తెలుపాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు బిసి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఈటల రాజేందర్ ఎంతో కష్టపడి ముందు నడిచి పైకి వచ్చిన బీసీ బిడ్డ రాజేందర్‌ను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసి పార్టీ నుండి బయటకు పంపించిన కేసీఆర్ మళ్లీ ప్రజలను మభ్యపెట్టే విధంగా మాట్లాడం విడ్డూరమన్నారు. గత ఎన్నికల్లో మంథని ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో కేసీఆర్ ఈ ప్రాంతానికి 500 కోట్లు కేటాయించి అధికార యంత్రాంగంతో మంథనిలో రెండు రోజులు ఉండి అభివృద్ధి చేస్తానని ప్రలోభాలు పలికాడని, ఐదు సంవత్సరాలు గడిచిన నేటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మళ్లీ నిన్న ప్రజా ఆశీర్వాద సభలో మళ్లీ మంథని ప్రాంతానికి 1000 కోట్లు కేటాయించి అధికార యంత్రాంగంతో మంథని అభివృద్ధి చేస్తానడం కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఉండి అబద్దాలు, ప్రలోభాలు పలకడం శోచనీయమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి గురికాక తప్పదని, వారన్నారు. ఈ ప్రాంతంలో మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల వల్ల గోదావరి మానేరు పరివాహ ప్రాంతంలోని వరి పొలాలు బ్యాక్ వాటర్‌తో ఎంతోనష్టం కలుగుతున్న పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు, నష్టాలకు గురవుతున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు గోదావరి మానేరు ఇసుక దందాతో కోట్లు గడిస్తూ ఈ ప్రాంత రోడ్లు గుంతల మాయమై పోతున్న పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, మంథని ప్రాంతం నుండి శ్రీధర్ బాబు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ స్వరూప్‌రెడ్డి, మేదర బోయిన పర్వతాలు యాదవ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆయిల్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,సీనియర్ నాయకులు మంథని లింగయ్య, పర్శవేని మోహన్, ముప్పిడి సురేష్, కడారి సతీష్, పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి స్థల పరిశీలన



కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 08, (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పాండవుల గుట్ట సమీపంలో జగత్ మునీశ్వరస్వామి ఆలయ సమీపంలోని శ్రీ అయ్యప్ప సేవా సమితి మండల భక్త బృందం ఆధ్వర్యంలో బుధవారం స్థల పరిశీలన చేసి టెంకాయలు కొట్టి ఆ యొక్క స్థలంలో బోర్డును ఏర్పాటు జరిగింది. గత మూడు సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేయగా వారు కూడా స్థలాన్ని పరిశీలించి అయ్యప్ప దేవాలయానికి స్థలాన్ని కేటాయిస్తామని సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది. ఈ నూతన అయ్యప్ప దేవాలయానికి బుధవారం కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షులుగా పెద్దిరెడ్డి వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు గుంటి జె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి కొమురయ్యగౌడ్, కోశాధికారి కాసర్ల తిరుపతిరెడ్డి, కార్యదర్శిలు దంతాలపల్లి చిన్నస్వామి, అల్లంల దేవేందర్‌యాదవ్ తోట్ల రవియాదవ్, తాటిపెల్లి రాజేంద్రప్రసాసద్, కుక్కేస దేవేందర్‌గౌడ్, అనుముల సంజీవులు, ముస్కు తిరుపతి, కాల్వశ్రీరాంపూర్ మండల అయ్యప్ప భక్త బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం



ధర్మపురి, నవంబర్ 08, (మనం న్యూస్): ధర్మపురి మండలం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం బుధవారం రోజున స్థానిక ఎస్‌హెచ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన నేతలు. అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరు కాపు సంఘం బిఆర్ఎస్ కు మద్దతు ప్రకటించింది. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నాడు మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి, కొప్పుల ఈశ్వర్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సత్తేమ్మతో పాటు నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు చెందిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.కొప్పుల ఈశ్వర్‌కుఓటువేస్తామనిసభలోతీర్మానంచేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన పుట్ట మధుకర్



మంథని, నవంబర్ 08, (మనం న్యూస్): మంథని పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధుకర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధు తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఆయన వెంట జయశంకర్, భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, మాదాటి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం, సత్యమే ఎప్పటికీ గెలుస్తుంది

- ప్రజాక్షేత్రంలో గెలవలేని వారే దొడ్డి దారిన అడ్డుకోవాలని చూస్తారు
- మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ దాఖలు చేసిన గంగుల





కరీంనగర్, నవంబర్ 8, (మనం న్యూస్): న్యాయం, సత్యమే ఎప్పటికీ గెలుస్తుందని తనపై పొన్నం ప్రభాకర్ వేసిన కేసు కొట్టివేతతో మరోసారి రుజువైందని మంత్రి, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ అన్నారు. ప్రజా క్షేత్రంలో గెలవలేని వారే దొడ్డిదారిన అడ్డుకోవాలనే కుట్రలకు పాల్పడుతారని వ్యాఖ్యానించారు. బుధవారం భారీ జనం మధ్యన నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తనపై ప్రతిపక్షాలు చేసిన కుట్రలు వీగిపోయాయని, ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ వేసిన రోజే హైకోర్టు తీర్పు రావడం ఆ దేవుడు సైతం తనకు అండగా ఉన్నాడని భావిస్తున్నానన్నారు. ఎన్నికల వ్యయం పెరిగిందని పొన్నం ప్రభాకర్ వేసిన కేసును నేడు హైకోర్టు కొట్టి వేసిందని, గతంలో బండి సంజయ్ వేసిన కేసులోనూ హైకోర్టు అతనికి జరిమానా విధించి మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు. న్యాయమే దిక్సూచిగా ప్రజాసేవ కోసం పనిచేస్తున్న తనను కరీంనగర్ ప్రజలు ఇప్పటికే వరుసగా ఐదుసార్లు గెలిపించారని, కౌన్సిలర్ గా, కార్పొరేటర్ గా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం వెనక ప్రజలతో తనకున్న సాన్నిహిత్యమే కారణమన్నారు. దీన్ని సహించలేని ప్రతిపక్షాలు కుట్రలతో కేసులు వేస్తే న్యాయం తన పక్షాన ఉంది కాబట్టే వీగిపోతున్నాయని పేర్కొన్నారు. ఈ తీర్పుతోనైనా ప్రతిపక్షాలు తమ కుంచిత బుద్ధి వీడాలని గంగుల హితవు పలికారు. కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



బెల్లంపల్లి, నవంబర్ 8, (మనం న్యూస్): స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ ఆదేశాల మేరకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి '54వ' జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురి బాబు, చిలుముల శంకర్, బండి ప్రభాకర్, సంజీవ్ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మాల సంఘం నాయకులు



తిమ్మాపూర్, నవంబర్ 8, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్ సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు మాల సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పురం బాబు, దొంత రమేష్ తో పాటు సంఘ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజామాబాద్, నవంబర్ 8, (మనం న్యూస్): టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కాంగ్రెస్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, కార్పొరేటర్ ఘడుగు రోహిత్, నరాల నిహాల్, చింటూ, శోభన్, ఆవీణ్, వహీద్, వినోద్ పాల్గొన్నారు.

## దొరల పాలన ఇక సాగదు

- వేములవాడ ప్రాంత అభివృద్దే నా ప్రధాన లక్ష్యం
- బిజెపి అభ్యర్థి తుల ఉమా



వేములవాడ, నవంబర్ 8, (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గం ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నియంతలా వ్యవహరిస్తున్న దొరల పాలన ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ సాగదని బిజెపి అభ్యర్థి తుల ఉమా అన్నారు. బుధవారం పట్టణంలోని రెండవ బైపాస్ ప్రాంతంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతోనే వేములవాడ బీజేపి టికెట్ సాధించానని తెలిపారు. స్వార్థపు నాయకుల వల్ల దాదాపు 14 ఏళ్ల నుండి వేములవాడ నియోజకవర్గం ఏ రంగాల్లో కూడా అభివృద్ధి సాధించలేదన్నారు.ఎక్కడ వేసిన గంగలి అక్కడే ఉందని,అభివృద్ధి మాటలె తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్ళ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమని తెలిపారు.తనకు ఎలాంటి బ్యాగ్రౌండ్ లేదని,అట్టడుగు వర్గంలో పుట్టి కింది సాయి నుంచి వచ్చిన బీసీ బిడ్డగా ఎన్నో కష్టాలు అనుభవించి ప్రజల ముందుకు వచ్చానని పేర్కొన్నారు.బీసీ బిడ్డగా ఒక్క అవకాశం ఇస్తే వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తానన్నారు.తన నాయకత్వం మీద నమ్మకంతో బీజేపి టికెట్ కేటాయించిన కేంద్ర,రాష్ట్ర నాయకులతో పాటు చివరి వరకు తన వెన్నంటి ఉన్న పార్టీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తన ఇంటి ఆడ బిడ్డగా ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి అండగా ఉండండి

- మరో అవకాశం కల్పించండి మరింత అభివృద్ధి చూపిస్తా
- బాల్కొండ బిఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ, నవంబర్ 8, (మనం న్యూస్): అభివృద్ధి చేసే వారికి ప్రజలు అండగా ఉండాలని, ప్రజాసేవ చేయడానికి తన జీవితం అంకితం చేశానని, మరో అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలం అమీర్‌నగర్, ఇనాయత్ నగర్, నర్సాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో మహిళలు బోనాలతో సాదర స్వాగతం పలికారు. గిరిజన మహిళలు లంబాడా నత్యాలతో ఘన స్వాగతం పలికారు. వలగొడుగులు, డప్పుల దరువులతో మంత్రికి అఖండ స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు ఏం చేశారని ఓట్లడుగుతున్నారని ప్రశ్నించారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చినది కేసీఆర్ ప్రభుత్వమే ఆయన అన్నారు. ఆసరా పింఛను, రైతుబంధు పెరగకపోతే మళ్లీ తనను గ్రామాల్లోకి రానీయొద్దన్నారు. తనకు ముందున్న ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి ఏం చేయలేదని, తాను వచ్చిన తర్వాతనే అభివృద్ధి అంటే ఏమిటో చూపించానన్నారు. బిఆరెస్ కంటే ముందు యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు గిరిజనులకు పోడు పట్టాలు ఎందుకు ఇవ్వలేకపోయాయని, వారికి పోడు పట్టాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే ప్రతిపక్షాలు ఓట్ల రాజకీయపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పోడు పట్టాలపై మాకంటే ముందు యాభై ఏండ్లు పాలించిన పార్టీలకు మాట్లాడే అర్హత లేదన్నారు. రైతులకు పంట పెట్టుబడి సాయం, పేదలకు ఆసరా పింఛన్లు, రైతుబీమా, ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణలక్ష్మి తదితర మానవీయ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. మాకంటే ముందు పాలించిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు ఇలాంటి పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఆ పార్టీలు ప్రజలకు ఏమి చేశాయని ఓట్లు అడుగుతున్నాయని నిలదీయాలన్నారు. రుణమాఫీ ఆగే ప్రసక్తే లేదన్నారు. రుణమాఫీ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే అమలు ప్రారంభమైందన్నారు. 19 వేల కోట్లకుగాను 13వేల కోట్ల రుణమాఫీ జరిగిపోయిందని, మరో మిగిలిన 6 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే మిగిలిందని, ఈ ఆరు వేల కోట్ల రుణమాఫీ కూడా అమలు జరిగి తీరుతుందన్నారు. రుణమాఫీ కాని మిగిలిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మూడో తారీఖున కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే ఇప్పుడున్న రెండు వేల రూపాయల ఆసరా పింఛను తక్షణమే మూడు వేల రూపాయలకు అటు తర్వాత ఐదేండ్లకు ఐదు వేల రూపాయలకు పెంచి అందిస్తామన్నారు. ఇప్పుడున్న పదివేల రైతు బంధును కూడా ఐదేండ్లలో పదహారు వేల రూపాయలకు పెంచి అందిస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట నాయకులు భాస్కర్ యాదవ్, కొత్తూరు లక్ష్మారెడ్డి,జెడ్పిటిసి రాధ ఎంపిపి గౌతమి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



బెల్లంపల్లి, నవంబర్ 8, (మనం న్యూస్): బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజలు బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



సిరిసిల్ల అర్బన్, నవంబర్ 8, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ 13వ వార్డు, చంద్రంపేట్ 12వ వార్డులోని బిఆర్ఎస్, బిఎస్పీ నుండి దాదాపు 50 మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి మహేందర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో నర్మేట శంకర్, వేముల రాములు, తంశెట్టి రాజు, గొల్లెము రాములు, పల్లపు మల్లయ్య, కోమట్ల ప్రసాదులతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు ప్రవీణ్, చేనేత సెల్ టౌన్ అధ్యక్షులు గుడిసెట్టి బాలరాజు, ఎల్లె లక్ష్మీనారాయణ, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ జన సందోహం మధ్య సుంకె రవిశంకర్ నామినేషన్

- గులాబీమయమైన చొప్పదండి




చొప్పదండి, నవంబర్ 8, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ బుధవారం భారీ జనసందోహం మధ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయనతో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి, పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి సౌమ్యుడు, స్థానికుడైన రవిశంకర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో కొనసాగుతోందన్నారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోన్న ఘనత బిఆర్ఎస్‌దేనని చెప్పడానికి గర్వపడుతున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్యానంతరం ఏడున్నర దశాబ్దాలలో వైద్య విద్యలో ఎన్నడూ, ఎక్కడా జరుగని అద్భుతాన్ని తెలంగాణలో ఆవిష్కరించింది బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సుదీర్ఘకాలం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం వల్ల తెలంగాణ ప్రజలకు ఎనలేని మేలు చేకూరిందనడానికి వైద్య విద్యలో చోటు చేసుకున్న విప్లవాత్మక మార్పులే ప్రబల నిదర్శనం. లక్షలు పోసినా దొరకని సీట్లు ఇవాళ అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వినోద్‌కుమార్ కొనియాడారు.

## కౌశిక్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని కాళేశ్వరంలో పూజలు



హుజురాబాద్ టౌన్, నవంబర్ 8, (మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల దిమ్మదిరిగేల భారీ మెజారిటీతో గెలవాలని కాళేశ్వరములోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ముక్కంటిని వేడుకున్నట్లు ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు నిరు పేదల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ తెచ్చిన మ్యానిఫెస్టోతో దిమ్మదిరిగిన ప్రతిపక్ష పార్టీలన్నీ డిపాజిట్లు కూడా దక్కించుకోలేరన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలిచి, ముక్కంటి స్వామి దయతో కె సిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇల్లందకుంట, నవంబర్ 8, (మనం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంగి లే రామారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని హుజురాబాద్ నియోజకవర్గం లో వొడితెల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర బోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంసాని తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ సంపత్ పరమేశ్ శ్రీనివాస్ రమేష్ రాజయ్య కిరణ్ సాయి మహేష్ ఎల్లయ్య దిలీపు యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ ఎన్ ఎస్ యు ఐ నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార అధ్యక్షులు నియామకం

మంచిర్యాల, అక్టోబర్ 8, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని వ్యూహ, ప్రతి వ్యూహాలతో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అందులో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గానికి ప్రచార అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చెన్నూర్ ఒకటికి చెన్న నారాయణ ,చెన్నూర్ రెండులో బాప గౌడ్, మందమర్రికి ఒకటిలో బానోత్ నీలయ్య, మందమర్రి రెండులో నోముల ఉపేందర్ గౌడ్, కొత్తపల్లికి తివారి మహేష్ ప్రసాద్, భీమారంకు కొత్తపల్లి మోహన్ రెడ్డి, రామకృష్ణాపూర్ కు పల్లె రాజు, క్యాతన పల్లికి పల్లె రాజు, జైపూర్‌కు మహమ్మద్ ఫయాజ్ లను నియమించారు.

## మరొక్కసారి ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

చిల్పూర్, నవంబర్ 8, మనం న్యూస్: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరొక్కసారి ఆశీర్వదించండి, మరింత అభివద్ధి చేస్తానని బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మల్కాపూర్, వెంకటాద్రి పేట, వెంకటేశ్వర పల్లి, తీగల తండా, రాజావరం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ఆశీర్వాద సమావేశాల్లో పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివద్ధి చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి, మరింత అభివద్ధి చేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాకముందు రాష్ట్ర మంత్రిగా ఉండి అనేక సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రతి గ్రామంలో చేపట్టామని, తెలంగాణ వచ్చాక కూడా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కిందని, ఆయన బాటలోనే తాము నడుస్తూ కేసీఆర్ ఆలోచనల మేరకు అభివద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు వరుసలో ఉంచేందుకు అనునిత్యం కషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు, సాగునీరు, తాగునీరు ఇలాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. మాయ మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే నియోజకవర్గం అదోగతి పాలవుతుందని ఆయన అన్నారు. కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలంగాణ పర్యటనలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో ఐదు గంటల విద్యుత్తును అందిస్తున్నామని గొప్ప చెప్పుకోవడంలో ఎలాంటి ఆంతర్యమని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి 24 గంటల విద్యుత్తును సరాపర చేస్తుంటే ఆ విషయాన్ని కాస్త పట్టించుకోకుండా తెలంగాణ రైతులను పక్క ద్రోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రకటించే మాయమాటలకు లోను కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, చిల్పూరు గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, చిలుకూరు ఎంపీపీ సరిత బాలరాజ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

- ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి
- కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పూజల హరికృష్ణ



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధి: బిఆర్ఎస్ అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, వైఫల్యాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం ముస్తాబాద్ చౌరస్తా నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి రెండవ సెట్ నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. కాంగ్రెస్ శ్రేణులంతా గ్రామగ్రామాన ప్రచారం చేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో నిరుద్యోగులు, ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ఈర్యాలీని చూస్తే విజయం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత ఈ మూడు రంగాలలో వైఫల్యం చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్ల ప్రజాధనం వృధా అయిందని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే టిఎస్‌పిఎస్‌సి బోర్డు పేపర్లను రద్దు చేస్తే ప్రక్షాళన చేయాల్సిందిపోయి ప్రేక్షక పాత్ర వహించిందన్నారు. సిద్దిపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పైపై మెరుగులు తప్ప గ్రామాలలో అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. సిద్దిపేట ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యేగా భావించి ప్రచారంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్, అత్తు ఇమామ్, మీసం నాగరాజు యాదవ్, బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది



సిద్దిపేట అర్బన్, నవంబర్ 08, మనం న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో విద్యార్థులను, నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేసిందని సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి, నిరుద్యోగ ప్రజా సంఘాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ అన్నారు. బుధవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న నిరుద్యోగులకు డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకుండా కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని దళితుల,బిసిల భూములను పల్లె ప్రకృతివనాలు, రైల్వేలైన్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు ప్రాజెక్టుల నిర్మాణానికి తీసుకొని వారందరినీ నిర్వాసితులను చేసిందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి ఉన్న భూమిని కూడా గుంజుకుందన్నారు. సిద్దిపేటలో ప్రశ్నిస్తున్న వ్యక్తులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హరీష్‌రావు నియంత పాలనకు తెర లేపారన్నారు. అభివృద్ధి అంటే కోమటి చెరు అని చెప్పడం విడ్డూరమని, గ్రామాలలో ఉండే ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పు వస్తేనే నిజమైన అభివృద్ధి అన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు కారణమైన బిఆర్ఎస్ పార్టీని సిద్దిపేట అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భూమేశ్వర్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, న్యాయవాదులు విజయ్, రాజ్‌కుమార్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, విద్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి

- మంత్రికి ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు
- ప్రజలతో మమేకమై, వారితో కలిసి భోజనం చేసిన మంత్రి



రాయపర్తి, నవంబర్ 8, మనం న్యూస్ : ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో బిఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అవన్నీ కొనసాగాలంటే తిరిగి బిఅర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని ఆయన చెప్పారు.

# సీఎం కేసీఆర్ ఏకె 47 లాంటోడు

- గతుకుల గజ్వేల్ నుండి బతుకుల గజ్వేల్‌గా మార్చిన కేసీఆర్
- నేడు కేసీఆర్ నామినేషన్ నేపథ్యంలో హరీష్‌రావు పరిశీలన



సిద్దిపేట/గజ్వేల్, నవంబర్ 08, మనం న్యూస్ : గతంలో గజ్వేల్ గతుకులమయంగా ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడంతో బతుకుల గజ్వేల్‌గా మారిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఐవిఎస్ మైదానం వద్ద హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సీఎం గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వ్యవసాయ క్షేత్రం నుండి హెలీకాప్టర్‌లో గజ్వేల్ చేరుకుంటారన్నారు. అనంతరం గజ్వేల్ నుండి హెలీకాప్టర్‌లో



కామారెడ్డిలో కూడా నామినేషన్ వేసి అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రచార ముగింపు సభ ఈనెల 28వ తేదీన గజ్వేల్‌లో నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కూడా ముగింపు సభను గజ్వేల్‌లో నిర్వహిస్తే అద్భుతమైన విజయం సాధించామని, ఇప్పుడు కూడా గజ్వేల్‌లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ ప్రజలు కోలుకోనంత అభివృద్ధిని చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు గజ్వేల్, ఇప్పటి గజ్వేల్‌కు చాలా తేడా ఉందన్నారు. దేశ, విదేశీ ప్రతినిధులు గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని మెచ్చుకుంటున్నారన్నారు. కోకాకోలా, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌లురావడం వల్ల ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. ఎంతమంది డికెలు, పికెలు వచ్చినా ఏకె 7లాంటి కేసీఆర్‌ను ఏమీ చేయలేరన్నారు. తన జీవితాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణను తెచ్చారని, అది ఎవరితోటీ సాధ్యం కాదన్నారు. ఎంతమంది ఎన్ని కుతంత్రాలు చేసినా, ఈసారి బంపర్ మెజార్టీతో కేసీఆర్ గెలుస్తారన్నారు. పక్క జిల్లాల నుండి, నియోజకవర్గాల నుండి కిరాయి మనుషులను తెచ్చుకొని



షో చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులే 25 వేల మంది దాకా ఉంటారన్నారు. మంచినీళ్ల కోసం ఎక్కడెక్కడికో తిరిగే వారని, నేడు మహిళలకు కష్టం కాకుండా ఇంటి ముదే నల్లా నీళ్లు వస్తున్నాయన్నారు. పండిన ప్రతి గింజలో కేసీఆర్ కనిపిస్తున్నాడన్నారు. కాళేశ్వరం జలాలతో పంటలన్నీ సస్యశ్యామలం అయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన శక్తులన్నీ తెలంగాణపై దాడి చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. తెలంగాణ ద్రోహులంతా రాష్ట్రంలో ఏకమవుతున్నారన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీ, పవన్ కళ్యాణ్ బీజెపి పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రజలందరికీ ఎలాంటి కష్టం లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు కూడా ప్రభుత్వాన్ని మార్చి కష్టాలను తెచ్చుకునే స్థితిలో లేరన్నారు. కర్ణాటక ప్రభుత్వం 5 గంటల కరెంటు అందిస్తుందని కర్ణాటక సీఎం చెప్పాడని, రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలని చెప్పి ఇప్పుడు మాట మార్చాడన్నారు. ఐదు గంటల కరెంటు కావాలన్నవారు కాంగ్రెస్‌కు, 24 గంటల కరెంటు కావాలనుకునే వారు బిఆర్ఎస్‌కు ఓటు వేస్తారన్నారు. గజ్వేల్ అభివృద్ధిని చూసి ప్రతి ఒక్క నియోజకవర్గం మా దగ్గర కూడా సీఎం కేసీఆర్ పోటీ చేయాలనుకుంటున్నారన్నారు. ఇదంతా గజ్వేల్ ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మడుపు భూంరెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజమౌళి గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నూరైనా.. అధికారం మనదే

- మూడోసారి సీఎం కేసీఆరే
- కారు స్పీడుకు అడ్డేవరు
- ప్రజలు మరోసారి నన్ను ఆశీర్వదించాలి
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన వొడితల
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్



హుస్నాబాద్, నవంబర్ 8, (మనం న్యూస్): కేసీఆర్ చెప్పారంటే అది జరిగి తీరుతుంది..నేను చెప్పింది శిలాక్షరం. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. తండ్రి, తల్లి ఆశీస్సులు తీసుకొని పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసారు. ఆనంతరం మున్సిపాలిటీ నుండి గాంధీ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఐవోసి కార్యాలయానికి చేరుకొని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నిం ట్ అధికారి బెన్‌షాలోమ్‌కు అందజేసారు. ఆనంతరం వొడితల సతీశ్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసామని ఆయన తెలిపారు. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయతో చెరువుల మరమ్మతులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, మోడల్ స్కూల్స్, పల్లె దవఖానాలు, హుస్నాబాద్ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే కాకుండా రెండు జాతీయ అవార్డులు కూడా తీసుకొచ్చామని ఆయన స్పష్టం చేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాటికంటే చెప్పని వాటిని పది రేట్లు అమలు చేశామన్నారు. ప్రతి ఐదేళ్ళకోసారి ఎన్నికలు వస్తాయి టూరిస్టులు వచ్చి పోటీ చేస్తారు వారిలో ఎవరో ఒకరు గెలుస్తారు కాని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికల్లో పార్టీలు కాదు ప్రజలు గెలవాలన్నారు. కండ్ల ముందు అభివృద్ధి కనబడుతుంది నాడు హుస్నాబాద్ ఎట్ల ఉండే ఇప్పుడు హుస్నాబాద్ ఎట్ల ఉన్నదో ప్రజలు ఆలోచించాలన్నారు. అభివృద్ధిని చూసి మరోసారి నాకు అవకాశమివ్వాలని ఆయన కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల మధ్య ఎల్లప్పుడూ నేను ఉంటానని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మరోసారి అవకాశమిచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. హుస్నాబాద్ ప్రజలందరూ అభివృద్ధిని చూసి మరోకసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికల తర్వాత ప్రారంభించుకుందామని ఆయన తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఫ్యాక్స్ చైర్మన్‌లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.




# బిఆర్ఎస్ అంటేనే అభివృద్ధి

- రూరల్ మండలంలో పలు సంఘాలు ఏకగ్రీవం
- గంపగుత్తగా హరీష్‌రావుకే ఓట్లంటూ తీర్మానం



సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వంతో రాష్ట్రం ప్రగతిపథాన ముందుకు పోతుందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి, మాచాపూర్ గ్రామాలలో కుల సంఘాలు మంత్రి హరీష్‌రావుకు మద్దతుతెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్యలకు తీర్మాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ హరీష్‌రావు ఎన్నికలప్పుడు వచ్చే నాయకుడు కాదని, 24 గంటగలు తమ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో, బీజేపి పాలిత ప్రాంతాల్లో ఏ ఒక్క సీఎం, పిఎం చేయని పథకాలను సీఎం కేసీఆర్ చేశారన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటిని కట్టించడమే కాకుండా రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టారన్నారు. గత ఎన్నికల్లో లక్షా 18 వేల మెజార్టీని హరీష్‌రావుకు ఇచ్చామని, ఈ సారి లక్షా 50 వేల భారీ మెజార్టీని అందివ్వాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడికీ రాని నిధులు సిద్దిపేటకు వస్తున్నాయంటే అది మనమిచ్చిన మెజార్టీయే అన్నారు. ఏ ఆపద వచ్చినా, ఎంత కష్టమొచ్చినా సాటి మనిషిగా మన వెంట ఉండి కష్టాన్ని తీర్చే నాయకుడు హరీష్‌రావు అన్నారు. గత ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా ఓట్లన్నీ ఒకేవైపు బిఆర్ఎస్ పార్టీకే రావాలన్నారు. ఒకప్పుడు హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాలకు వెళ్లి పర్యాటక ప్రాంతాలను చూసేవారిమని, నేడు మన సిద్దిపేటకే వచ్చి చూసిపోతున్నారన్నారు. ఇదంతా హరీష్‌రావు చేసిన అభివృద్ధి అన్నారు. రానున్న రోజుల్లో సిద్దిపేట మరింత అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నా అది హరీష్‌రావుతో సాధ్యమన్నారు. ఏనాడూ గ్రామాలలోకి రాని నాయకులు ఈ ఎన్నికలప్పుడు వస్తారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మిట్టపల్లి ఎల్లవ్వ, పంజా భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణారావు, బాలయ్య, హరీష్‌రెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, చంద్రం పాల్గొన్నారు.



## యుగతులసి పార్టీ తరపున కమలాకర్‌రెడ్డి నామినేషన్

సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్ః ధర్మ రక్షణకు, గో సంరక్షణకు యుగ తులసి పార్టీ కట్టుబడి ఉందని సిద్దిపేట నియోజకవర్గ యుగ తులసి పార్టీ అభ్యర్థి బయ్యారం కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం యుగ తులసి పార్టీ తరుపున చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన బయ్యారం కమలాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థిగా యుగ తులసి పార్టీ తరుపున పోటీ చేస్తున్నట్లు ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరారు.




## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్, నాయకులు

పాలకుర్తి, నవంబరు 8, మనం న్యూస్ : దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణ మూర్తి గౌడ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ అధ్వర్యంలో సీతారాంపురం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ వార్డు మెంబర్ నిమ్మల గణేష్, గ్రామ మాజీ అధ్యక్షుడు దూడల రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆలకుంట్ల ప్రవీణ్, గుంటి భీమేష్, వన్నెకాల కుమార్, ఎలుకపెల్లి నాగరాజు, బోనాల సత్తయ్య, పైండ్ల అశోక్, పైండ్ల వీరయ్య, కూరాకుల ఎల్లయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపల్లి రవీందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి బస్వ జాంగిర్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకయ్య,గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, బస్వ సోమయ్య, రవీందర్, నరసయ్య,కందుల భాస్కర్, లడే నరేందర్, చీమల బీరయ్య, ఆలకుంట యాదయ్య, వన్నెకాల బాలరాజు, పెద్ది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దీవెన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ, నవంబర్ 8, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ప్రజా దీవెన పాదయాత్రలో భాగంగా జిడబ్ల్యుఎంసి 58వ డివిజన్‌లో బాలయ్య టెల్ వద్ద ప్రజాదీవెన యాత్ర ప్రారంభమై టిఎన్‌జిఓఎస్ కాలని, వాటర్ ట్యాంక్, మస్జిద్, ఇందిరానగర్, ఎస్‌సి కాలని, జీసస్ విగ్రహం, సెయింట్ పీటర్స్ చర్చి, వడ్డేపల్లి , తాళ్ళపల్లి, ఎస్‌సి కాలని, సియోను మందిరం, బిసి కాలని, ఐపిసి చర్చి నుండి సాగి రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వం అ. దికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది, ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివద్ధి పై లేదు. కమీషన్లకు కక్కుర్తి పడుతూ అభివద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారు. మీరు ఒకసారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటి, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడా, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉన్న గ్యాస్ ధర 400 వందలు ఉండే ఈ రోజు గ్యాస్ ధర మొన్నటి వరకు 12 వందలకు చేరుకుంది, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నాం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఈ ప్రభుత్వం, ప్రజలారా మీరు ఒక సారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా ప్రజలకు సేవ చేసిందో అభివద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఈటల ఆర్థిక సహాయం

వీణవంక, నవంబర్ 08, (మనం న్యూస్): మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని బుడిగే జంగాల కాలనీకి చెందిన మీరాల లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయాన్ని బిజెపి నాయకులు హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ కు తెలుపగా తక్షణమే స్పందించి రూ.5000 లు ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ద్వారా కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, శ్రీను, నాని, పెద్దులు, తిరుపతి, సురేష్, శంకర్, శ్రీను, చంద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఏం ఆడుతున్నవ్! ఏమైంది బట్లర్..

నాలుగు సెంచరీలు.. 863 పరుగులు.. 57 సగటు.. 149 స్ట్రైక్ రేట్.. ఇదీ 2022లో ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల సారథి జోస్ బట్లర్ ఐపీఎల్లో సాగించిన విధ్వంసం. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగే బట్లర్.. గడిచిన మూడేండ్లుగా ఆ జట్టు విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. 2022 అంత కాకపోయినా ఈ ఏడాది మేలో ముగిసిన ఐపీఎల్ సీజన్లో కూడా బట్లర్ రాణించాడు. 14 మ్యాచ్లలో 392 పరుగులు చేశాడు. ఇందులో కూడా నాలుగు అర్ధ సెంచరీలున్నాయి. భారత్‌లో ఏ స్టేడియంలో మ్యాచ్ జరిగినా బంతిని బాదుడే లక్ష్యంగా బరిలోకి దిగే బట్లర్.. వన్డే వరల్ కప్‌లో మాత్రం అత్యంత చెత్త ప్రదర్శనతో నిరాశపరుస్తున్నాడు.

భారత్లో టీ20లలో వీరవిహారం చేస్తున్న బట్లర్కు వన్డేలలో మాత్రం చెత్త రికార్డు ఉంది. తాజాగా నెదర్లాండ్స్‌తో మ్యాచ్ కలుపుకుని ఇక్కడ 15 మ్యాచ్లు ఆడిన బట్లర్.. 50 ఓవర్ల ఫార్మాట్లో ఒక్కటంటే ఒక్క అర్ధ సెంచరీ (43 హయ్యస్ట్ స్కోరు) కూడా నమోదు చేయలేదంటే అతడి వైఫల్యం ఎంత దారుణంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ వన్డే ప్రపంచకప్లో బట్లర్ స్కోర్లు.. 43, 20, 9, 15, 8, 10, 1, 5గా నమోదయ్యాయి.

ప్రపంచకప్‌లో 8 మ్యాచ్లు ఆడిన బట్లర్.. 13.87 సగటుతో 111 పరుగులు మాత్రమే చేశాడు. మొత్తంగా వన్డేలలో 15 ఇన్నింగ్స్ ఆడి 12.9 సగటుతో 194 పరుగులు చేయగలిగాడు. ఒకవైపు ఇంగ్లండ్ జట్టు ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి అత్యంత చెత్త ప్రదర్శనతో స్వదేశంతో పాటు క్రికెట్ విశ్లేషకుల విమర్శల దాడిని ఎదుర్కుంటుండగా అందులో సారథి స్థానంలో ఉన్న బట్లర్ పైనే అందరి టార్గెట్ కేంద్రీకృతమైంది. వరల్ కప్ సెమీస్ రేసు నుంచి నిష్క్రమించినా.. కనీసం నెదర్లాండ్స్‌తో మ్యాచ్లో అయినా పరువు నిలుపుకునేందుకు ఆడతాడనుకుంటే బట్లర్ నేటి మ్యాచ్లో కూడా విఫలమయ్యాడు.

వరల్డ్ కప్ తర్వాత ఇంగ్లీష్ జట్టులో భారీ మార్పులు ఉంటాయని ఇదివరకే సంకేతాలు అందుతున్న నేపథ్యంలో బట్లర్ను సారథిగా తప్పిస్తారన్న గుసగుసలూ వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ పోయినా బ్యాటర్‌గా అయినా కొనసాగుతాడనుకుంటే ఈ వైఫల్యాలు బట్లర్ను పెనం మీద నుంచి పొయ్యిలో పడేసేలా ఉన్నాయి. ఇక బట్లర్ ప్రదర్శన చూశాక ఐపీఎల్లో అతడి ఆటకు ముగ్ధులైన క్రికెట్ అభిమానులు.. 'ఎసొంటెసొంటి ఇన్నింగ్సులు ఆడేటోనివి. ఏం ఆట ఆడుతున్నావ్ బట్లర్ బాయ్' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# స్టోక్స్ సెంచరీ.. రాణించిన మలన్..

- నెదర్లాండ్స్ ఎదుట భారీ టార్గెట్

నెదర్లాండ్స్‌తో మహారాష్ట్రలోని పూణే వేదికగా జరుగుతున్న 40వ లీగ్ మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు చేసింది. ఇంగ్లీష్ జట్టు ఓపెనర్ డేవిడ్ మలన్ (74 బంతులలో 87, 10 ఫోర్లు, 2 సిక్సర్లు), స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ (84 బంతుల్లో 108, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) సెంచరీతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 339 పరుగుల భారీ స్కోరు చేసింది. మలన్, స్టోక్స్‌తో పాటు ఆఖర్లో క్రిస్ వోక్స్ (45 బంతుల్లో 51, 5 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది.


ఈ మ్యాచ్లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్కు వచ్చిన ఇంగ్లండ్.. ఏడో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ జానీ బెయిర్‌స్టో (15) మరోసారి విఫలమయ్యాడు. కానీ మరో ఓపెనర్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుపడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్.. ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసిన మలన్.. రెండో వికెట్‌కు జో రూట్ (35 బంతుల్లో 28, 1 ఫోర్) 85 పరుగులు జోడించాడు.

### మిడిలార్డర్ విఫలం..

20 ఓవర్లలో 130-2గా ఉన్న ఇంగ్లండ్ స్కోరు.. తర్వాత గాడితప్పింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ రివర్స్ స్కూప్ ఆడబోయిన రూట్.. క్లీన్ బౌల్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ (11)తో పాటు కెప్టెన్ జోస్ బట్లర్ (5) అలా వచ్చి ఇలా వెళ్లారు. మోయిన్ అలీ (4)దీ అదే కథ. వరుసగా వికెట్లు కోల్పోవడంతో స్టోక్స్ కూడా ఆచితూచి ఆడాల్సి వచ్చింది.

### స్టోక్స్ - వోక్స్ భాగస్వామ్యం..

192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ను బెన్ స్టోక్స్ ఆదుకున్నాడు. ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్తో కలిసి ఏడో వికెట్ కు 81 బంతుల్లోనే 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన స్టోక్స్.. ఆ తర్వాత రెచ్చిపోయి ఆడాడు. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4, 6, 6, 6 తో 80లలోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90లలోకి వచ్చిన స్టోక్స్.. మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి వరల్ కప్లో తన మొదటి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్టోక్స్.. తర్వాత 50 పరుగులు చేయడానికి 20 బంతులే తీసుకోవడం గమనార్హం. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. డచ్ బౌలర్లలో లీడె మూడు వికెట్లు తీయగా వాన్ బీక్, ఆర్యన్ దత్లు తలా రెండు వికెట్లు తీశారు.



# జాన్వీ కపూర్ డేటింగ్ రూమర్స్

అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది జాన్వీ కపూర్. ఉత్తరాదితోపాటు దక్షిణాదిలోనూ అవకాశాలను సొంతం చేసుకుంటోంది. అయితే తాజాగా మరోసారి జాన్వీకపూర్ డేటింగ్‌పై వస్తున్న వార్తలు బీ టౌన్ లో హాట్ టాపిక్గా మారాయి. జాన్వీ కపూర్, శిఖర్ పహారియాతో డేటింగ్‌లో వున్నట్లు చాలా రోజులుగా కథనాలు వినిపిస్తున్నాయి. ఈ జంట తరచూ పార్టీలు, ఫంక్షన్స్‌లో దర్శనమిస్తున్న ఫోటోలు ఇదివరకే వైరల్ అయ్యాయి. తాజాగా వీరి ఇన్స్టాగ్రామ్ చాట్ డేటింగ్ రూమర్స్కు మళ్ళీ బలాన్ని ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఈ ఇద్దరి కామన్ ఫ్రెండ్ ఒకతను.. ఇన్స్టాలో ఓ వీడియో పోస్ట్ చేశాడు. అందులో శిఖర్ పింక్ డ్రెస్ వేసుకున్న ఓ అమ్మాయితో డ్యాన్స్ చేస్తూ కనిపించాడు. ఈ వీడియో చూసిన జాన్వీ.. 'ఆ పింక్ డ్రెస్ అమ్మాయి ఎవరు' అని కామెంట్ చేసింది. దీనికి బదులుగా 'నేను నీ వాడినే' అని అర్థం వచ్చేలా బదులు ఇచ్చాడు శిఖర్. అయితే వెంటనే ఆ కామెంట్స్ డిలీట్ కూడా చేశారు. కానీ ఇంతలోనే ఈ చాట్ వైరల్ అయ్యింది. వీరి మధ్య వున్న బాండింగ్‌ని మరింతగా బలపరిచింది. కాగా జాన్వీకపూర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా వుంది. ఎన్టీఆర్ 'దేవర'తో తెలుగులోకి పరిచయం అవుతుంది. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నా కెరీర్‌లో ఆ సినిమా బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్‌గా మిగిలిపోయింది

మనం సినిమా manamcinema

పాయల్ రాజ్‌పుత్.. తెలుగులో ఈ భామ ఆర్ఎక్స్ 100 సినిమాతో ఓవర్ నైట్ స్టార్ ఇమేజ్‌ను దక్కించుకుంది.. ఆ సినిమా తరువాత తెలుగులో డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్‌మార్‌ఖాన్ మరియు జిన్నాతో పాటు తెలుగులో చాలా సినిమాలు చేసింది పాయల్ రాజ్‌పుత్. కాగా మంగళవారం సినిమాతో పాన్ ఇండియన్ మార్కెట్లోకి ఈ భామ ఎంట్రీ ఇస్తోంది. తెలుగు, హిందీతో పాటు దక్షిణాది భాషలన్నింటిలో ఈ మూవీ రిలీజ్ అవుతోంది. హారర్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోన్న ఈ మూవీ నవంబర్ 17న రిలీజ్ కాబోతోంది. మంగళవారం సినిమాలో బోల్ డీ గ్లామర్ లుక్లో పాయల్ రాజ్పుత్ కనిపించబోతోంది. ఈ సినిమా ప్రమోషన్లో బిజీగా ఉన్న పాయల్ రాజ్పుత్ వెంకీ మామ సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసింది.తన సినీ కెరీర్లో వెంకీ మామ మూవీ ఓ బ్యాడ్ ఎక్స్పీరియన్స్‌గా మిగిలిందని హీరోయిన్ పాయల్ రాజ్పుత్ చెప్పింది. వెంకీ మామలో తన వయసుకు మించిన పాత్రను చేశానని, ఆ సినిమాలో తన లుక్ అసలు బాగోదని పాయల్ రాజ్‌పుత్ చెప్పింది. వెంకటేష్ లాంటి స్టార్ హీరోతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం కావడంతో క్యారెక్టర్ నచ్చక పోయినా కూడా సినిమా చేశానని చెప్పింది. ఆ సినిమాలో నటించినందుకు రిగ్రేట్‌గా ఫీలయ్యానని, వెంకీ మామ ఓ అనుభవ పాఠంగా తన కెరీర్‌లో నిలిచిపోయిందని పాయల్ రాజ్‌పుత్ చెప్పుకొచ్చింది.. అయితే వెంకీ మామ సినిమా లో వెంకటేష్, నాగచైతన్య హీరో లుగా నటించారు. బాబీ దర్శకత్వం లో 2019లో విడుదలయిన ఈ మూవీ యావరేజ్ టాక్ సొంతం చేసుకుంది..



# కాజల్ సినిమా డైరెక్టర్ మిస్సింగ్!

షూటింగ్ మధ్యలో దర్శకులను మార్చడం తెలుగు సినీ పరిశ్రమలో ఇటీవల ట్రెండ్గా మారింది. ఈమధ్య కాలంలో అయితే సిద్దు జొన్నలగడ్డ నటించిన టిల్లు స్క్వేర్‌తో ఇది మొదలైంది. ఇక ఆ తరువాత కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న పీరియడ్ థ్రిల్లర్ 'డెవిల్' విషయంలో కూడా ఇదే సమస్య ఎదురైంది. సినిమా ఓపెనింగ్ సమయంలో ఉన్న నవీన్ మేడారం అనే దర్శకుడిని తొలగించిన తర్వాత నిర్మాత అభిషేక్ నామా దర్శకుడిగా బాధ్యతలు స్వీకరించారు. తన పేరును దర్శక నిర్మాతగా వేసుకోవడంతో పెద్ద చర్చ జరిగినా ఆయన వెనక్కు తగ్గకుండా కొంత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇప్పుడు కాజల్ అగర్వాల్ సత్యభామ సినిమకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా సత్యభామ అనే ఫిమేల్ ఓరియెంటెడ్ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమా లో కాజల్ అగర్వాల్ పోలీసు అధికారిణిగా నటిస్తోంది. సినిమా అనౌన్స్ చేయగానే దర్శకుడిగా అఖిల్ డేగల వ్యవహరిస్తాడు అని అధికారికంగా ప్రకటించారు.

ఈ సినిమాకి ఆయనే రచయిత అని దర్శకుడిగా కూడా ఆయనే వ్యవహరిస్తాడని కూడా వెల్లడించారు. ఈ మేరకు జూన్లో కాజల్ పుట్టినరోజు సందర్భంగా టీజర్ను కూడా విడుదల చేశారు. అయితే దీపావళి సందర్భంగా మరో టీజర్ను విడుదల చేయనున్నారు. ఇలా విడుదల చేస్తున్నట్టు పోస్టర్ రిలీజ్ చేయగా అందులో ఒక కీలక విషయం వెలుగులోకి వచ్చింది. అదేమంటే దర్శకుడి పేరును మార్చేశారు. అఖిల్ డేగల అని ఉండాల్సిన పేరును సుమన్ చిక్కాలగా మార్చారు. అంటే అఖిల్ దేగల స్థానంలో సుమన్ డైరెక్టర్ కం రైటర్‌గా బాధ్యతలు స్వీకరించాడు అన్నమాట. 'మేజర్', గూఢచారి వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన శశి కిరణ్ తిక్క 'సత్యభామ' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాబట్టి ఈ దర్శకుడి మార్పులో శశి కిరణ్ తిక్క ప్రమేయం ఉండి ఉండవచ్చని భావిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.